కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 60 విశాఖపట్నం, 09 డిశంబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

నేడు రైల్వే మంత్రి సింహాచలం రైల్వేస్టేషన్ సందర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర రైల్వే మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావులు సింహాచలం రైల్వేస్టేషన్‌ను సందర్శించి అభివృద్ధి పనులను, ఇతర విషయాలను గురించి పరిశీలిస్తారని బీజేపీ మీడియా కో-ఆర్డినేటర్ డి.ఎస్.వర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటన

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. తిరుపతి, బాపట్ల జిల్లాలలో ముఖ్యమంత్రి జగన్ క్షేత్రస్థాయిలో పర్యటించి తుఫాను ప్రభావాన్ని అంచనా వేయడంతో పాటు, బాధితులను పరామర్శించి భరోసా ఇస్తున్నారు. ఈ క్రమంలో తిరుపతి జిల్లాలోని బాలిరెడ్డి పాలెంలో ఏపీ సీఎం వైఎస్ జగన్ మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించారు.

స్వర్ణముఖి కాలువకు గండి పడిన ప్రాంతాలను కూడా ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులతో మాట్లాడిన జగన్ బాధిత రైతులను ఆదుకుంటామని చెప్పారు. రైతులకు సబ్సిడీతో విత్తనాలు అందిస్తామని, వారం రోజుల్లోగా సహాయం అందుతుందని స్పష్టం చేశారు. వరుసగా వర్షాలతో రైతులు నష్టపోయారన్నారు.

విద్యుత్ సరఫరాను కూడా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తామని సీఎం జగన్ వెల్లడించారు. అన్ని రకాలుగా ఏపీ ప్రభుత్వం మీకు సహాయం గా ఉంటుందని, బాధితులకు తోడుగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. స్వర్ణముఖి కాలువకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించానని తెలిపిన ఆయన భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా హై లెవెల్ బ్రిడ్జిని 30 కోట్ల రూపాయలతో నిర్మిస్తామని

(మిగతా 2లో)

ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గం, ఒకే రాష్ట్రంలో ఓటు : ఈసి

అమరావతి: ఏపీలో డూప్లికేట్ ఓటు, డబుల్ ఓటుపై ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు.. ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నవారికి ఏపీలోనూ ఓట్లున్నాయని ఈసీకి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈసీ అప్రమత్తం అయింది. డూప్లికేట్, డబుల్ ఓటు ఉన్నవారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ముకేష్ కుమార్ మీనా కీలక ఆదేశాలు జారీ చేశారు. "ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గం, ఒకే రాష్ట్రంలో ఓటు ఉండాలి. ఒక వ్యక్తికి ఒకటికన్నా ఎక్కువ చోట్ల ఓటు కలిగి ఉండటం నిబంధనలకు విరుద్ధం. కొత్తగా ఓటు నమోదు చేసుకునేవారు వేరే ఎక్కడా ఓటు లేదని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. తప్పుడు డిక్లరేషన్ ఇచ్చే వారిపై కేసులు నమోదు చేయాలి" అని కలెక్టర్లకు సీఈవో ఆదేశాలు జారీ చేశారు.

చంద్రబాబు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై విచారణను కోర్టు వచ్చే ఏడాది జనవరి 19కి వాయిదా వేసింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై గతంలో వాదనలు విన్న ధర్మాసనం.. తదుపరి విచారణను డిసెంబరు 8కి వాయిదా వేసింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్రశర్మల ధర్మాసనం పిటిషన్‌పై మరోసారి విచారణ చేపట్టింది.

స్కిల్ కేసుకు సంబంధించి 17ఏ వ్యవహారంపై ఇప్పటికీ తీర్పు వెలువరించలేదని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. 17ఏ వ్యవహారంపై తీర్పు ఇస్తే మాత్రం వాయిదా వేయాలని చంద్రబాబు తరపు న్యాయవాది హరీష్ సాల్వే కోరారు. వాయిదా వేయకుంటే విచారణ తేదీని చెప్పాలని సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. నోటీసులు ఇచ్చినా కౌంటర్ దాఖలు చేయని విషయాన్ని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. కౌంటర్ దాఖలు చేసేందుకు సిద్ధంగానే ఉన్నామని

(మిగతా 2లో)

నగరానికి ప్రేమికుల తాకిడి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బ్రాహ్మణ బిజినెస్ సొసైటీ ఏర్పాటును పురస్కరించుకొని ఆదివారం నాడు నగరానికి పలువురు ప్రముఖులు విచ్చేస్తున్నట్లు బ్రాహ్మణ్ బిజినెస్ సొసైటీ ఛైర్మన్ చెరువు రామకోటయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ కమిషన్ ఛైర్మన్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బులుసు శివశంకర్‌రావు, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, ప్రఖ్యాత సినీనటులు సాయికుమార్, దూరదర్శన్ మాజీ డైరెక్టర్ ఓలేటి పార్వతీశం, ఇండో అమెరికన్ బ్రాహ్మణ్ ఫౌండేషన్ ఛైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ పీఠలో ఉన్నారు. ఈ ఏర్పాట్లు గుడిలోవ విజ్ఞాన విహార్ సమీపాన గల విశ్వనాథ ఫార్మశీ కళాశాలలో జరుగుతుంది.

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రోగులలో కంటి లోపల ఒత్తిడిని గణనీయంగా తగ్గించగలమని తద్వారా గ్లూకోమా వ్యాధిని అదుపులో వుంచడానికి దోహదపడుతుంది. శంకర్ ఫౌండేషన్ లో ఈ శస్త్రచికిత్స మొదటిసారిగా విజయవంతంగా నిర్వ హించడం ద్వా రా అధునాతన వైద్యం ని ప్రజలకు అందుబాటులోకి తెస్తున్న ట్లు ప్రకటించారు.

ఈ శస్త్రచికిత్స గురించి వివరిస్తూ, గ్లూకోస్ ఐ స్టెంట్ అనే పరికరం అమెరికా ఎఫ్. డి. ఏ. ద్వా రా 2012 లో అనుమతించింది తరువాత దానిని ఆధునీకరించి 2018 లో మరింత చిన్న ది, సురక్షితమైన సమర్థవంతమైన పరికరంగా వినియోగం లోకి తేవడం జరిగింది. ఈ శస్త్రచికిత్స నిర్వ హించడం ద్వా రా గ్లూకోమా చబడింది.

ఈ ఆధునిక పరికరాన్ని తయారు చేసిన గ్లూకోస్ ఇంప్లాంట్స్ సనల్, అమెరికా మొదటిసారిగా 2023 నవంబర్ నెలలో భారతదేశంలో అందుబాటులోకి తేవడం జరిగింది. ఐ- స్టెంట్ పరికరం టైటానియం మెటల్ ద్వారా తయారుచేయబడి 360 మైక్రోమీటర్ పరిమాణంలో వుండి షేంట్ కంటి లో అమర్చ డానికి చాలా విస్తృత మరియు అనుభవం తో కూడిన ప్రక్రియ .

ఈ శస్త్రచికిత్స నిర్వ హించడంలో ముఖ్య పాత్ర పోషించిన శంకర్ ఫౌండేషన్ గ్లూకోమా వైద్యులు మరియు వారి బృందానికి మేనేజ్మెంట్ అభినందించింది.

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ఆయా కంపెనీల పరిధిలో ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్స్ తప్పకుండా నిర్వహించాలని వివిధ కంపెనీల ప్రతినిధులు, సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు.

ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సేఫ్టీ కమిటీలను నియమించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో తక్షణమే స్పందించే విధంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో చేపడుతున్న భద్రతా చర్యలకు, మాక్ డ్రిల్స్ కి సంబంధించిన నివేదికలు సమర్పించాలన్నారు. క్రమం తప్పకుండా సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని, కంపెనీలు భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. లిక్విడ్‌లు లేకుండా చూసుకోవాలని, ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్న చోట్ల పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాల జరిగినప్పుడు అప్రమత్తం చేసే విధంగా సెన్సర్లు ఏర్పాటు చేయాలని, ఆటోమేటిక్

(మిగతా 2లో)

చోరీ కేసును చేధించిన పోలీసులు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఈ నెల 2వ తేదీన పంచదార్ల గ్రామానికి చెందిన చవిటిని చిలకమ్మ(70) అనే వృద్ధురాలు ఆటోలో ప్రయాణిస్తున్న పుడు మెడలో రెండు తులాల బంగారం చోరీకి గురైనట్లు యలమంచిలి గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 251/2023 యు/ఎస్ 392ఐపిగా నమోదైన కేసును చేధించినట్లు శుక్రవారం నాడు పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో డిఎస్పీ పి.శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా,మండలం, కనర్సిం గరావుపేట, చవిటి వీధికి చెందిన చవిటిని చిలకమ్మ అనే వృద్ధురాలు రాంబిల్లిలో గల పంచదార్ల గ్రామానికి తన పెద్ద కూతురు మారపరెడ్డి భవాని వద్దకు వెళ్ళుటకు గానూ అనకాపల్లిలో ఒక ఆటో ఎక్కగా ఆటో డ్రైవర్ సర్వీస్ చేస్తూ ఆమెను యలమంచిలి పట్టణానికి తీసుకొచ్చి, అక్కడ నుంచి ఆటోను రేగుపాలెం వైపే వైపు తీసుకెళ్లి,అక్కడ నుంచి యలమంచిలి మండలం కొత్త ముసలకలాపల్లి గ్రామం వైపు ఉన్న పోలవరం కాలువ వైపు ఆటోను తీసుకెళ్లి, ఆటోను ఆపి, ఆమెను భయపెట్టి, బెదిరించి, ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసు లాక్కొని, ఆమె తలపై రాయితో కొట్టి హతరయ్యాడన్నారు. ఈ ఘటన జరిగిన కొంతసేపటికి కొత్తలి గ్రామస్తులు ఇద్దరు వచ్చి ఆమెను ఆటోలో యలమంచిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు.ఈ చోరీ విషయంలో అందిన ఫిర్యాదు మేరకు అనకాపల్లి జిల్లా ఎస్పీ కె. మురళీకృష్ణ ఆదేశాలతో యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో రూరల్

(మిగతా 2లో)

ఉల్లిగడ్డకు.. అలుగడ్డకు తేడా తెలియని సీఎం జగన్‌కు రైతుల కష్టాలెలా తెలుస్తాయి?

అమరావతి: వేమూరు నియోజకవర్గం అమర్తలూరులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఉల్లిగడ్డకు, అలుగడ్డకు తేడా తెలియని ముఖ్యమంత్రికి రైతు కష్టాలెలా తెలుస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు తెలుగులోకి తెచ్చే ఈనాడు- ఈటీవీ, ఆంధ్రజ్యోతి- ఏబీఎన్, టీవీ5లు చూడొద్దని చెప్పటం జగన్‌కే చెల్లిందని చంద్రబాబు మండిపడ్డారు. తనకు భజన చేసే సాక్షిని మాత్రమే ప్రజలకు చూపిస్తూ వాస్తవాలు కప్పిపుచ్చుతాడట అని ఎద్దేవా చేశారు.

"తప్పుడు పనులు తప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏమీ తెలియదు. ముఖ్యమంత్రి అనే వాడు భూమి మీద తిరుగుతాడా లేక ఆకాశంలో తిరుగుతాడా?. జగన్ పాలనలో మురుగు నీరు కూడా పాలాల్లోకి వచ్చే దుస్థితి దాపురించింది. ప్రభుత్వ మాటలు కోటలు దాటుతుంటే, చేతలు మాత్రం గడప దాటట్లేదు. తెనాలి - చీరుకుపల్లి రోడ్డు ఎంతో అధ్వాన్నంగా ఉన్నా కనీస మరమ్మతులు చేయలేదు. ప్రకృతి విపత్తులకు మానవ తప్పిదం తోడవటం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు తీవ్ర అవేదనను కలిగించాయి. చేతికందిన పంట నీట మునిగిన వేళ, రైతుల కష్టం చూస్తే బాధేస్తుంది. కౌలు రైతులు మరింత కుదేలయ్యారు. ప్రభుత్వం వెంటనే బాధిత రైతులను ఆదుకోవాలి. అన్నదాతకు పరిహారంపై ఉదారంగా వ్యవహరించాలి. గ్యారెంటీ లేకుండా పాయిన రైతన్నకు సాగు కొనసాగించేలా ప్రభుత్వం భరోసా ఇవ్వాలి. పంట కాల్వల్లో పూడిక తీయలేదు. రైతులకు గొనె సంచులు ఇవ్వలేదు." అని చంద్రబాబు విమర్శించారు.

"పేదల బతుకులు మారలన్నా, రైతుల కష్టాలు తీరాలన్నా, రాష్ట్రంలో రహదారులు బాగుపడాలన్నా తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం రావాలి. రైతుల తరపున పలు డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచిన చంద్రబాబు. ప్రభుత్వం డిమాండ్లు తక్షణమే పరిష్కరించకుంటే, 3నెలల్లో అధికారంలోకి వచ్చే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం పరిష్కరిస్తుంది. ప్రతీ ఒక్కరినీ ఆదుకునే భరోసా ఇస్తున్నా. తుపాను వల్ల వరి పంట నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ. 30,000 చొప్పున పరిహారం ఇవ్వాలి. ఆక్వా రైతులకు రూ.50,000, ఆరటికి రూ. 40,000, చెరకుకు రూ.30,000,ఇవ్వాలి. పత్తి, వేరుశనగకు రూ.25,000, జొన్న, మొక్కజొన్న, అపరాలు, పొద్దుతిరుగుడుకు రూ.15,000, జీడి పంటకు 50,000 వేల చొప్పున పరిహారం ఇవ్వాలి." అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

వేమూరు నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటించారు. వేమూరు నియోజకవర్గం కూచిపూడి, పెదపూడి, అమర్తలూరులో దెబ్బతిన్న వరి పంటలను చంద్రబాబు పరిశీలించారు. రైతులతో చంద్రబాబు మాట్లాడి.. వారి కష్టాలు తెలుసుకున్నారు. చంద్రబాబు ముందు కూచిపూడి రైతులు గోడు వెళ్ళబోసుకున్నారు.

ఓటు విలువ తెలుసుకోండి...!

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రతి ఒక్క విద్యార్థి ఓటు విలువ తెలుసుకోవాలని జనసేన పార్టీ నాయకులు వంగల దాలినాయుడు అన్నారు. శుక్రవారం పార్వతీపురం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన అమూల్యమైనది ఓటు అన్నారు. ఆ ఓటు హక్కు ద్వారా మన పాలకుల్ని మనమే ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. నీతి, నిజాయితీ కలిగిన వ్యక్తులను ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలన్నారు. అలాగే ఇంకా ఓటరుగా నమోదు కాని వారిని ఓటర్లుగా చేర్పించాలన్నారు. ఈ నెల తొమ్మిదో తేదీ వరకు ఎన్రోకల కమిషన్ ఓటర్లుగా నమోదయ్యేందుకు అవకాశం ఇచ్చిందన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన వారంతా ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటు నమోదు ఆన్లైన్లో కూడా చేసుకోవచ్చన్నారు. బి ఎల్ ఓ వద్ద కానీ, కళాశాల వద్ద కానీ, ఆన్లైన్లో కానీ ఓటరుగా నమోదు అవ్వచ్చు అన్నారు. ఓటు హక్కు కలిగి ఉంటే భవిష్యత్తులో రాజకీయాల్లో కూడా రాణించవచ్చన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినా దేశానికి ప్రధానమంత్రి అయినా ఒకప్పటి విద్యార్థులే నన్న విషయాన్ని అవగతం చేసుకోవాలన్నారు.

పంచాంగం

శనివారం 09-12-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. ద్వాదశి తె. 05.03
నక్షత్రం : చిత్త ఉ. 09.15
వర్జ్యం : సా. 03.11 ల 04.52

సంక్రమ పథకాలతో ప్రజలను బద్ధకస్తులుగా, బలహీనులుగా మారుస్తున్నారు

సంక్రమ పథకాల పేరుతో ప్రభుత్వాలు పలు ఉచితాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఉచితాలపై చినజీయర్ స్వామి స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. సంక్రమ పథకాల పేరుతో ప్రజలను బద్ధకస్తులుగా మారుస్తున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వాలు పలు రాయితీలను ఇస్తుండటాన్ని ఆయన తప్పుబట్టారు. కూర్చుంటే ఒకటి, నడిస్తే ఒకటి, పుడితే ఒకటి, నడిస్తే ఒకటి, తింటే ఒకటి, తినకపోతే ఒకటి, పడుకుంటే మరొకటి ఇలా ప్రతి దానికి రాయితీలు, ఉచితాలు ఇస్తూ ప్రజలను బలహీనులుగా, బద్ధకస్తులుగా చేస్తున్నారని అన్నారు.

గిరిజన మహిళలకు మహిళా శక్తి ఆటోలు పంపిణీ

పాడేరు, (విశాఖ సమాచారమ్): స్వయం సహాయక సంఘాల గిరిజన మహిళలకు ఉన్నతి - మహిళా శక్తి పథకంలో మంజూరు చేసిన మహిళా శక్తి ఆటోలను ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ ఐటిడి ఏ కార్యాలయం పద్ద మహిళా లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) పరిధిలో ఉన్నతి కార్యక్రమంలో అరుగురు మహిళలకు వడ్డీ లేని రుణం కింద రూ.3.30 లక్షల విలువైన ఆటోలను మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారుని వాటాకింద రూ.30,343 లు చెల్లించాలని చెప్పారు. సెర్ప్ నుండి రూ.3 లక్షలు వడ్డీ లేని రుణం ద్వారా ఆటో రిక్షాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 48 వాయిదాలలో రుణం తిరిగి చెల్లించాలని సూచించారు. కొయ్యూరు మండలానికి చెందిన వి.కనక రత్నం, చింతపల్లి మండలానికి చెందిన అనుగూరు విజయ లక్ష్మి, అనంతగిరి మండలం ప్రధాని లీలావతి, గంగవరం గంటిమల్లు రమణ, పాడేరు దుసూరి కావేరి, హుకుంపేట మండలానికి చెందిన గెమ్మిలి గీతలకు ఆటోలను పంపిణీ చేసారు.

ఆడ బిడ్డలను ధైర్యవంతులుగా పెంచాలి

ఇక సచివాలం, నిశ్శబ్దాన్ని చేదిద్దామనే గోడ పత్రికను ప్రాజెక్టు అధికారి ఆవిష్కరించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన ఉండాలని చెప్పారు. ఆడ పిల్లలను ధైర్యంగా పెంచాలని సూచించారు. ఆడ, మగ బిడ్డలనే వ్యత్యాసం లేకుండా పిల్లలను పెంచాలని చెప్పారు. సంఘాల సమావేశాలలో మహిళలు ఆడ పిల్లలు పెంపకంపై చర్చించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకరరావు, ఎం. వెంకటేశ్వర రావు, డి ఆర్ డి ఏ పిడి వి. మురళి, ప్రత్యేక ఉప కలెక్టర్ వి. వి. ఎస్. శర్మ, వెలుగు ఎపి ఎంలు వి. ఎస్. ప్రసాద్, చిన్నారావు, వెలుగు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ సోదాల్లో 220 కోట్లు స్వాధీనం

ప్రతి పైసా వెనక్కి రప్పిస్తామన్న మోదీ

భువనేశ్వర్: ఒడిశాకు చెందిన ఓ మద్యం వ్యాపారి ఇళ్లపై ఐటీ శాఖ నిర్వహించిన సోదాల్లో పెద్ద మొత్తంలో నోట్ల కట్టలు బయటపడుతున్నాయి. మూడు రోజుల నుంచి ఆదాయపు పన్ను శాఖ జరుపుతున్న ఈ సోదాల్లో శుక్రవారం వరకూ రూ.220 కోట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ప్రజల నుంచి తీసుకున్న ప్రతి పైసా కక్కిస్తామని ప్రధాని మోదీ అన్నారు.

పన్ను ఎగవేత ఆరోపణలపై ఒడిశాలోని మద్యం వ్యాపారి ఇంటిపై గడిచిన మూడు రోజులుగా సోదాలు నిర్వహిస్తున్న ఐటీ అధికారులు.. శుక్రవారం 156 బ్యాగులు నిండా నగదును స్వాధీనం చేసుకున్నారు. తాజాగా స్వాధీనం చేసుకున్న బ్యాగుల్లో ఆరేడు బ్యాగులను మాత్రమే లెక్కించామని, పీటిల్లో రూ.20 కోట్లు మాత్రమే ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఇప్పటి వరకు రూ.220 కోట్లు నగదు స్వాధీనం చేసుకున్నట్లైంది. కంబలీపుర్, బోలన్‌గిరి, టిట్లాగఢ్, బౌద్ధ్, నుండర్‌గఢ్, రౌర్కెలా, భువనేశ్వర్‌లలో ఈ సోదాలు జరిగాయి.

ఈ సోదాలపై సదరు కంపెనీ ఇంతవరకు స్పందించలేదు. మరోవైపు రూర్కెలాకు చెందిన ఎంపీకి కూడా లిక్కర్ కంపెనీతో సంబంధం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, పీటీఐ ప్రతినిధులు సదరు ఎంపీకి ఫోన్ చేద్దామని ప్రయత్నిస్తే స్విచ్ఛాఫ్ అని వస్తోంది. రాంచీలో ఆయన కార్యాలయానికి వెళితే ఎంపీ అందుబాటులో లేరని సమాధానం వచ్చింది.

ఈ ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. నోట్ల కట్టలు బయటపడ్డ వార్తకు సంబంధించిన క్లిప్పింగును తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ నోట్ల గుట్టలు చూసి నాయకులు చెప్పే నీతి వాక్యాలు వినాలని వ్యంగ్యంగా అన్నారు. ప్రజల నుంచి దోచుకున్న సొమ్మును ప్రతి రూపాయినీ వెనక్కి రప్పిస్తామని, ఇది మోదీ హామీ అంటూ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు ఈ వ్యవహారంలో ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంపై భాజపా విరుచుకుపడింది. స్థానిక నేతలు, రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేకుండా ఈ స్థాయిలో పన్ను ఎగవేతదారు ఆస్తిధ్యమని భాజపా అధికార ప్రతినిధి మనోజ్ మహా పాత్రో విమర్శించారు. ఈ ఆరోపణలను బిజూ జనతాదళ్ ఖండించింది.

యోగా పోటీలకు చోడవరం విద్యార్థులు

చోడవరం, (విశాఖ సమాచారమ్): ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్ర యోగా పోటీల్లో చోడవరం పరంజలి యోగా శిక్షణ కేంద్రం విద్యార్థులు కొట్టాపు హరి కిరణ్ పాట్నూరు పవన్ కుమార్ పందిరి వెన్నెల శ్రీ గొంతిన లయవర్ధన్ పుల్లేటి క్రాంతి సాగర్ పాల్గొంటున్నట్లు యోగా గురువు పుల్లేటి సతీష్ శుక్రవారం తెలిపారు. ఈ పోటీల్లో విజయం సాధించగలరని ఆశ భవాని వ్యక్తం చేశారు.

చోడవరంలో జగనన్న కార్యక్రమంపై సమీక్ష

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం పంచాయతీ పరిధిలో జగనన్న ఈ రాష్ట్రానికి అవసరము అనే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి ప్రతి వార్డులో కార్యక్రమం నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అయినా చోడవరంలో సర్పంచ్, వైస్ ప్రెసిడెంట్, వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలెంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు తో సమావేశం నిర్వహించారు.

(మొదటి పేజీ తరువాయిలు)

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటన

హామీ ఇచ్చారు.

ఈ ప్రభుత్వం మీది అని భావించండి.. ఈ ప్రభుత్వంలో మంచే జరుగుతుందని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి బాధితులకు సహాయం అందకపోతే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 1902 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. అక్కడ తన కార్యాలయం సిబ్బంది ఉంటారని, వారు మీ సమస్యలను పరిష్కరిస్తారని సీఎం జగన్ చెప్పారు .

తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రతి ఇంటికి 2500 రూపాయలు ఇస్తామని సీఎం జగన్ చెప్పుకొచ్చారు. ప్రతీ ఇంటికి వాలంటీర్ వచ్చి డబ్బులు ఇస్తారని వెల్లడించారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పిన్న జగన్, వారం రోజుల్లోగా అందరికీ సహాయం చేస్తానని వెల్లడించారు. తుఫాన్ వల్ల రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మతు పనులు చేయిస్తామని సీఎం జగన్ తెలిపారు.

చంద్రబాబు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

హరీష్ సాల్వే చెప్పారు. అదే సమయంలో ఈ అంశం 17వ తీర్పుతో ముడిపడి ఉందని హరీష్ సాల్వే కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

సాల్వే వాదనతో ఏకీభవించిన ధర్మాసనం.. విచారణను జనవరి మూడో వారంలో చేపడతామని స్పష్టం చేసింది. తేదీ ఖరారు చేయాలని హరీశ్ సాల్వే ధర్మాసనాన్ని కోరారు. సాల్వే విజ్ఞప్తితో విచారణను వచ్చే ఏడాది జనవరి 19కి వాయిదా వేసింది. జనవరి 19లోగా కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ఆ కౌంటర్‌కు రిజాయిండర్ పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వం తరఫు న్యాయవాదికి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

పేలశ్రమల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

మెకానిజం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్మికులు, సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ తరచూ ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్స్ నిర్వహించాలని చెప్పారు. జిల్లా, డివిజన్ స్థాయి కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య బృందాలను నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని, సమీప ఆసుపత్రితో అనుసంధానమై ఉండాలని జాయింట్ కలెక్టర్ చెప్పారు. సేఫ్టీ బృందాలు తరచూ కంపెనీలను సందర్శించాలని, అక్కడ పరిస్థితులపై నివేదికలు సమర్పించాలని సూచించారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని చెప్పారు.

21న రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్స్

ఈ నెల 21న రాష్ట్ర స్థాయిలో వివిధ కంపెనీల పరిధిలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ లో మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని కంపెనీలు భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లాలో గుర్తించిన ఆంధ్రా పెట్రో కెమికల్, కెంటెక్ కంపెనీల పరిధిలో జిల్లా స్థాయి మాక్ డ్రిల్స్ జరుగుతాయని జిల్లాలని అన్ని కంపెనీలు ఆయా ప్రతినిధులను పంపించాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం వహిస్తూ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.

సమావేశంలో అర్డివోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ వి. నువేజ్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

ఎస్సై నన్నిబాబు దీని దర్యాప్తులో భాగంగా చాకచక్యంగా వ్యవహరించి సీసీటీవీ పుటేజ్ ను పరిశీలించి ఆటో నెంబర్ ద్వారా ఆటో డ్రైవర్ ను ఎర్రబోయిన వెంకప్ప (శేఖర్) ను తనకి సహకరించిన అతని స్నేహితుడు వేరే ఆటో డ్రైవర్ బర్రికాల గంగరాజు ను నిన్న కొక్కిరాపల్లి హైవే జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా వచ్చిన సమాచారంతో పట్టుకొని వారి నుంచి బంగారం అమ్మిన నగదును ఆటోను సీజ్ చేసి, ముద్దాయిలు ఇద్దర్ని అరెస్ట్ చేశామన్నారు.ఈ కేసును చాకచక్యంగా అతి తక్కువ సమయంలో చేధించిన సిబ్బంది డిఎస్పీ అభినందించారు. ప్రయాణికులు ఆటోలలో ప్రయాణిస్తున్నప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.ఈ సమావేశంలో సిఐ షేక్ గఫూర్, రూరల్ ఎస్సై కె.నన్నిబాబు,పట్టణ ఎస్సై కె.సాపినాయుడు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆహ్వానం

తెలుగు శాఖ, ఆంధ్రవిశ్వకళా పరిషత్
సమైక్య భారతి

ప్రముఖ కవి, ప్రభ్యాత విమర్శకులు, గొప్ప పరిపాలనా దక్షులు,
ఆంధ్రవిశ్వకళాపరిషత్ మొట్టమొదటి ఉపకులపతి
డా॥ కట్టమంచి రామలింగారెడ్డి గారి జయంతి సందర్భంగా
సాహిత్య గోష్ఠి

తేది: 11-12-2023 సోమవారం
ఉ॥ 10:00గం॥ లకు

వేదిక : సమావేశ మందిరం, తెలుగు శాఖ,
ఆంధ్ర విశ్వకళాపరిషత్

సభా కార్యక్రమం

ఆహ్వానం : ఆచార్య బూసి వెంకట స్వామి,
తెలుగుశాఖ, ఆంధ్రవిశ్వకళాపరిషత్

ప్రార్థనా గీతం : స్నాతకోత్తర విద్యార్థులు

సభాధ్యక్షులు : ఆచార్య జర్రా అప్పారావు,
తెలుగు విభాగాధిపతి, ఆంధ్రవిశ్వకళాపరిషత్

ముఖ్య అతిథి : ఆచార్య ఏ. నరసింహారావు,
ప్రాచార్యులు, ఆర్ట్స్& కామర్స్ కళాశాల, ఆంధ్రవిశ్వకళాపరిషత్

ఆత్మీయ అతిథి: ఆచార్య జి. యోహాన్ బాబు,
తెలుగు శాఖ, ఆంధ్రవిశ్వకళాపరిషత్

విశిష్ట అతిథి : శ్రీ పి.కన్నయ్య,
జాతీయ సమన్వయ కర్త, సమైక్య భారతి

వక్తలు : 1. డా॥ ఎస్.పోలయ్య
విశ్రాంత ఆచార్యులు, ఎ.వి.ఎన్ కళాశాల, విశాఖపట్నం
అంశం - కట్టమంచి రామలింగా రెడ్డి సాహిత్య జీవితం - పరిచయం

2. డా॥ మరదాన సుబ్బారావు,
విశ్రాంత ఆచార్యులు, డా॥ ఎల్.బి కళాశాల, విశాఖపట్నం
అంశం - కట్టమంచి రామలింగా రెడ్డి కవిత్వం - వివేచన

3. ఆచార్య వెలమల సిమ్మన్న,
తెలుగు విభాగం, ఆంధ్రవిశ్వకళాపరిషత్
అంశం - ధార్మిక విమర్శకులు - కట్టమంచి రామలింగా రెడ్డి

సమీక్ష : డా॥ అతుకూరి వెంకటేశ్వర్లు,
తెలుగు శాఖ, ఆంధ్రవిశ్వకళాపరిషత్

వందన సమర్పణ : డా॥ పెండ్యాల లావణ్య
తెలుగు శాఖ, ఆంధ్రవిశ్వకళాపరిషత్

నిర్వహణ
ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు,
తెలుగు విభాగం, ఆంధ్రవిశ్వకళాపరిషత్ - విశాఖపట్నం

విశాఖ సమాచారమ్

శనివారం 09-12-2023

శాస్త్రవేత్తలకు అంతుచిక్కని సైన్స్

మహాభారతం వ్యాసుడు రచించి 5,000 సంవత్సరాలు అవుతుంది. అని కొందరు చరిత్రకారులు చెబుతుంటారు.

5 వేల సంవత్సరాలకు పూర్వం ప్రపంచంలో సంస్కృతం తప్ప వేరే భాష లేదు. ఇప్పటికీ వేరే ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా గ్రంధాన్ని రచించడం గొప్ప విషయం.

మహాభారతం మించిన ఇతిహాసం, అంత సాహిత్యం ఇంకోటి లేదేమో, 5000 సంవత్సరాల తర్వాత కూడా అంత గొప్ప సాహిత్యం వేరే ఏదీ రాకపోవడం విచిత్రం.

భారతం అప్పటి గొప్ప చరిత్రను తెలియజేస్తుంది, ఇప్పటికీ అందని సైన్స్ కనుక్కోని విషయాలను ఎన్నో మనకు మహాభారతం చెపుతుంది.

వాటిలో కొన్ని: మహాభారతంలోని ఆదిపర్వం లో ఎన్నో అద్భుతాలు ఉన్నాయి.

ముఖ్యంగా ధృతరాష్ట్రుడు,పాండురాజు పుట్టుక. వ్యాసుడు 'నియోగ ధర్మం' ద్వారా అంబా, అంబాలిక లకు కనడం. దానికి విదురుడు జన్మించడం.

ఇందులో ఏం విచిత్రం ఉంది అంటున్నారా?

ఇక్కడ ముగ్గురికి పుత్రులు జన్మించడం జరిగింది. మరి దీన్ని వ్యాసుడు ఎలా నిర్ణయం చేశాడు?

1974లో 'ఆయోవ యూనివర్సిటీ'లో 'డొనాల్డ్ లాకె' అనే ఇద్దరు శాస్త్రవేత్తలు దీనిపై పరిశోధన చేశారు, స్త్రీ పురుష సంభోగ సమయంలో వారి మానసిక స్థితులే బిడ్డ లింగాన్ని నిర్ణయిస్తాయి, అని ప్రపంచానికి తెలియజేశారు.

నేడు మనం వాడే స్పెర్మ్ డొనేషన్ ఆనాటి. నియోగపద్ధతి ఒకటే. గాంధారి కుంతి పై అసూయతో తన గర్భంపై కొట్టుకోగా ఆ పిండం కింద పడింది. వ్యాసుడు వచ్చి ఆ పిండాన్ని 101 కుండల్లో ఆవు నెయ్యి నింపి, ఒక పద్ధతి ద్వారా దాచి ఉంచాడు, గాంధారిని ప్రతిరోజు వాటిని తాకమని చెప్పేవాడు, మాతృ తల్లి ప్రేమ స్పర్శ ద్వారా ఆ కుండలలోని పిండాలు బయట కూడా పెరిగాయి.

పిటిని నేటి ఆధునిక వైద్యులు మూడు రకాలుగా విభజించారు. పిండాలను ముక్కలు చేయడం మెడికల్ భాషలో

1. స్లైసింగ్ ఎంబ్రియో 2. ఆర్టిఫిషియల్ యూటెరైన్ కృతిమ గర్భాన్ని పోలిన వాతావరణాన్ని నిర్మాణం చేయడం. 3. మదర్ టచ్ థెర్మ్ ట్యూబ్ బేబీ లు గా పుట్టిన వారు -చశ్చుకు, అగస్త్యుడు. ద్రోణాచార్యుడు , క్రుతుడు, కృపి.

అనగా ఆ రోజులలోనే స్త్రీ బీజం నుంచి అండ కణాన్ని సేకరించి, గర్భాశయం బయట చుట్టూ పోషకాల నుంచి పీర్యకణాలను పదలడం అనేది 5 వేల సంవత్సరాల క్రితమే తెలుసు అంటే ఆశ్చర్యమే కదా!

ద్రోణుడిని కుంభసంభవుడు అని అంటారు, అంటే ప్రత్యేకమైన కుండ లో పుట్టిన వాడు అని అర్థం.

ఇక శిఖండి పాత్ర:-

Transgender Trans sexual లింగ మార్పిడి

మహాభారతం కాలం నాటికే ఇది ఉంది. భీష్ముడిని చంపేందుకు అంబ శిఖండి గా మారింది. ముందు ఆడ పిల్లగా పుట్టి మగవాడి లక్షణాలు గల పాత్ర శిఖండి.

ఇప్పుడూ మనం చెప్పుకునే Transsexualism ఇపుడు surgery లు చేసుకోవడం కూడా మాస్తున్నాం. ఒక యక్షుడు అమెకు సైకియాట్రిక్ treatment చేయటం జరిగింది. అడ పిల్లగా పుట్టి పూర్తిగా మగ వాడిలా మారడం.

బృహన్నల పాత్ర:- Temporary Trans-sexualism ఇప్పటి మోడర్న్ సైన్స్ లో hermaphroditism అంటారు. కొంతకాలం స్త్రీగా ఉండి పురుషుడు గా మారే ప్రక్రియ.

ఇది ఉర్వశి శాపం వలన అర్జునుడు అజ్ఞాతవాసంలో శాపం ఆయనకు అదే మేలు చేసింది.

ఇద్దరు తల్లుల గర్భంలో కొన్నాళ్ళు పెరిగిన బలరాముడు:-

యోగ మాయ ద్వారా 'దోహత్' గర్భం లోకి మార్పు చేయ బడిన ఎంబ్రియో ద్వారా ఇది సాధ్య పడింది.

దీనికి నేటి సైన్సు వివరణ:-

Effortless reciprocal IVF అని ఈ మధ్య ఒక కొత్త కాన్సెప్ట్ వచ్చింది.

మీరు గానీ 3 నవంబర్ 2018 ఈనాడు పేపర్ తీసి అందులో ఒక అద్భుతమైన విషయం ఏమిటంటే అమెరికాలో ఇద్దరు యువతులు (పేమింక వివాహం చేసుకున్నారు. అయితే వాళ్ళిద్దరికీ ఒక పిల్లవాడిని కనిపించింది. కానీ ఇద్దరు యువతులే కదా ఎలా కంటారు, ప్రకృతి బద్ధుకోదు కదా!

కాని దీనిని Bedford hospital in Texas వాళ్ళు చేశారు.

IVF ద్వారా ఎంబ్రియో కొన్నాళ్లు ఒక తల్లి గర్భంలో మరికొన్నాళ్లు ఇంకో తల్లి గర్భంలో పెరిగిన బిడ్డనుకన్నారు.

జారసంధుడు పాత్ర

జర అనే రాక్షసి చేత నంది చేయబడ్డాకు కాబట్టి జారసంధుడు అయ్యాడు.

ఈమధ్య మోడన్ మెడిసిన్‌లో Replantation surgery యాక్సిడెంట్లు జరిగినప్పుడు వారి శరీరంలోని ఏదైనా ఒక భాగం తెగిపోతే దాన్ని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ళి సర్జరీ చేస్తే ఆ తెగిపోయిన భాగాన్ని శరీరానికి అతికించవచ్చు దాన్ని మళ్ళీ యదాపిధిగా చేయవచ్చు.

1962 లో బోస్టన్ లో తెగిన చెయ్యిని అతికించారు, award కూడా పొందారు.

అర్జునుడు- సమ్మోహన ప్రయోగించిన సమ్మోహనాస్త్రం మరొక విచిత్రం. దీనిని ఉత్తర కుమారుడితో పాటు కౌరవుల మీద యుద్ధం చేసే సమయంలో తను ప్రయోగించిన విషయం మనకు తెలుసు. (నర్తనశాల సినిమాలో మనకు చూపించారు).

ఇలాటిదే మనకు 1770 లో Mesumer ద్వారా వచ్చినా mesumerism. BV పట్టాభిరామ్, ఆంధ్రప్రదేశ్, PC సర్కార్ వాళ్ళు చేసి చూపారు.

మహాభారత యుద్ధం సమయంలో ఇలాటివే అనేక అస్త్ర, శాస్త్రాలు ఉపయోగించారన్నది మనం చదివామ.

ఉదా:- బ్రహ్మాస్త్రం, నారాయణ అస్త్రం, పాశుపతాస్త్రం మొదలగునవి.

ఇలాటిదే ఆ మధ్య world war లో 06-ఆగస్టు-1945 హిరోషిమా నాగసాకి పై జరిపిన అణు విస్ఫోటనం.

Physics **సూత్రాలు** : నాకే విద్యుత్తే బహిరా నా భావవన్ విద్యుతే నతః అంటే ఉన్నదాన్ని పూర్తిగా నాశనం చేయలేము, లేని దాని నుంచి పుట్టించలేం. పదార్థం శక్తిగా మారుతుంది, శక్తి పదార్థంగా మారుతుంది. E=mc2 ఓపెన్ హైమర్ అణుబాంబు గురించి అడిగితే.. 'భగవద్గీత' లో దివి సూర్య సహస్రస్య అనే శ్లోకాన్ని వివరించాడు.

మాళా, మైత్రా వైజేవన శరీరం పెరగటం వరల్డ్ ఫేమస్ సైన్స్ ఫిక్షన్ రచయిత ఆసిమ్మం కూడా వివరించారు, స్థూల పెద్ద, సూక్ష్మ విన్న రూపం. ఎందరో విదేశీయులు మహాభారతంలోని గుర్తించిన విషయాలను మనం గుర్తించలేకపోయాము. మన ఊహకు కూడా అందనంత సైన్స్ టెక్నాలజీ మన గ్రంథాల్లో ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు భవనాలు శాఖ
పరిపాలనలో పారదర్శకతకు మారు పేరు.
www.ser.indianrailways.gov.in

ఈ-టెండరు నోటీసు నెం. 422/ డిఈఓం/కేబుల్స్/జీఎన్‌బీ తప్ప/ తేదీ : 06-12-2023 PUB/1323

దిగువ పేర్కొన వివిధ పనుల కొరకు ఈ-టెండర్లు పిలవడమైనది. టెండర్ల దాఖలుకు చివరి తేదీ మరియు సమయం 29-12-2023 గం. 15.30 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించబడినవి.

వ.నెం: 1. టెండరు ఐడి : 2630 ఎస్ఆర్.డిజిఎమ్/డిజిఎమ్ : ఖ్మ్. పని వివరణ : డిజిఎమ్/ఖ్మ్/జిఎఫ్‌ట సెక్షన్‌లో పాయింట్లను రీ కండిషనింగ్ చేయుట. అంచనా టెండరు విలువ రూ. 36,22,509/-. జిడ్ సెక్యూరిటీ రూ. 72,500/-.

వ.నెం: 2. టెండరు ఐడి : 2631 ఎస్ఆర్.డిజిఎమ్/డిజిఎమ్ : ఖ్మ్. పని వివరణ : డిజిఎమ్/ఖ్మ్/జిఎఫ్‌ట సెక్షన్‌లో పాయింట్లను రీ కండిషనింగ్ చేయుట. అంచనా టెండరు విలువ రూ. 37,06,211/-. జిడ్ సెక్యూరిటీ రూ. 74,100/-.

వ.నెం: 3. టెండరు ఐడి : 2632 ఎస్ఆర్.డిజిఎమ్/డిజిఎమ్ : ఖ్మ్. పని వివరణ : డిజిఎమ్/ఖ్మ్/జిఎఫ్‌ట సెక్షన్‌లో కొరైజర్ నిపాదించు ఖర్చులకు చేయుట. అంచనా టెండరు విలువ రూ. 69,99,759/-. జిడ్ సెక్యూరిటీ రూ. 1,40,000/-.

వ.నెం: 4. టెండరు ఐడి : 2633 ఎస్ఆర్.డిజిఎమ్/డిజిఎమ్ : జంక్ ర్లిక్ష్. పని వివరణ : నల్లపాడు - గుంటూరు సెక్షన్ : శాఖవ్యపురం- విజయవాడ స్టేషన్ల నడుమ కి.మీ. 74/6-7 వద్ద గల పంతొకం నెం. 439ఖ్ర ప్రస్తుతం గల పాత రవిబిడ్ గర్డర్‌ను కొత్త వెల్డెడ్ ప్లేట్ గర్డర్‌తో ప్రతిపాదన పురుద్ధరణ అంచనా టెండరు విలువ రూ. 1,04,02,540/-. జిడ్ సెక్యూరిటీ రూ. 2,02,000/-.

1. ఈ-బిడ్డు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేదీ : 08-12-2023 గం. 15.30 వరకు పూర్తి వివరములు కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.in సందర్శించండి.
2. పైన తెలుపబడిన సమాచారం/సవరణలు మా ఈ పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంటూరు

A1820

టెండరు భరతలు/సవరణలు/ విలంభనలు, మరియు టెండరు దాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in ద్వారా
http://www.ser.indianrailways.gov.in
ను సందర్శించండి.

11న కౌన్సిల్ సమావేశం

మహా విశాఖ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని ఈ నెల 11న నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు కార్యదర్శి పల్లి నల్లన్నయ్య తెలిపారు. 6న సమావేశం నిర్వహించాల్సి ఉండగా, తుపానుతో వాయిదా వేశారు. కౌన్సిల్ అజెండాలో 18 అంశాలను పొందుపరిచిన అధికారులు, తాజాగా మరో 27 అంశాలతో అనుబంధ అజెండా కాపీలను కార్పొరేటర్లకు అందజేశారు. నగరంలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) పథకంలో భాగంగా ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్న వాహనాలలో పనిచేయడానికి 655 ఫ్లర్ నియామక అంశాన్ని అజెండాలో పొందుపరిచారు. రోజుకు రూ.450 వారికి కూలిగా ఇవ్వనున్నారు. 28వ వార్డులో నేవీ హౌస్ నుంచి గ్యాస్ గోదాము వరకు 100 అడుగుల రహదారి నిర్మాణం, ఇరువైపులా నడక మార్గాలు, విభాగిని నిర్మాణానికి రూ.4.64 కోట్లు వెచ్చించనున్నారు. ఇదే రహదారిలో దసపల్లా భూములున్నాయి.

జీవీఎంసీకి చెందిన ఆరిలోవ, శ్రీహరిపురం ఎఫ్ఆర్‌యూ (ఫస్ట్ రిఫరల్ యూనిట్)ల నిర్వహణ డిసెంబరు 1 నుంచి వచ్చే ఏడాది నవంబరు వరకు టెండరు ప్రక్రియపై అప్పగించడానికి ఆనక్షి వ్యక్తీకరణ టెండర్లు ఆహ్వానించడానికి ప్రతిపాదించారు. ఈ ఏడాది మార్చితోనే ఎఫ్ఆర్‌యూల టెండరు గడువు ముగిసినా, పాత గుత్తేదారులను కొనసాగించడంతో, వారికి అదనపు కాలానికి బిల్లు చెల్లించడానికి అజెండాలో ప్రతిపాదించారు. 90, 91, 92 వార్డుల్లో కుమారి కల్యాణ మండపం నుంచి ఎన్ఏడీఎల్ వరకు 30 అడుగుల రహదారిని 60 అడుగుల మేర విస్తరణకు రూ.7.19 కోట్లు ఖర్చు చేయనున్నారు. 8వ వార్డు పరిధిలో బీచ్‌రోడ్డు నుంచి వైఎల్‌పీ రహదారి వరకు రూ.5.27కోట్లతో రహదారి విస్తరించ నున్నారు. ఎండాడలో సర్వే నెంబరు 179/6లో ఐదు ఎకరాల స్థలాన్ని ఇన్‌స్టిట్యూ ఫర్ డెవలప్‌మెంట్‌స్టడీస్ కేటాయించగా, భూ కేటాయింపుపై కౌన్సిల్ తీర్మానించాలని ప్రతిపాదించారు.

కూలిన ట్రెజరీ కార్యాలయం పైకప్పు

ట్రెజరీ కార్యాలయ భవన సముదాయంలో ఉత్తర దిక్కునున్న పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పైకప్పు పెంకులు, గోడ నానింది. దీంతో గోడ బరిగి ఉండటం గమనించిన ట్రెజరీ అధికారులు భవనంలోని కొన్ని బీరువాలను, ఇతర సామగ్రిని బయటకు తీసుకొచ్చారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో పైకప్పు కూలడంతో పెద్ద శబ్దాలు విన్న ఉద్యోగులంతా భయంతో బయటకు పరుగులు తీశారు. ఎవరికి ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే కార్యాలయ భవన దుస్థితిని డీడీ వై.సుధాకరరావు, ఏటీఓ నాగార్జునరావు, ఎస్టీటీలు, పలువురు ఉద్యోగులు కలెక్టర్ మల్లికార్జున దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యామ్నాయంగా కలెక్టరేట్ ఆవరణలో మరొక భవనాన్ని తమకు కేటాయించాలని కోరారు. అదే విధంగా భవన పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు నిధులు అందుబాటులో ఉన్నందున గుత్తేదారుని నియమించి పనులు సత్వరమే జరిగేలా చూడాలని కోరారు. స్పందించిన కలెక్టర్ ఆర్‌అండ్‌బీ ఎస్ఈతో మాట్లాడారు. తక్షణమే గుత్తేదారుని ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని.. బిల్లుల చెల్లింపునకు భరోసా ఇస్తామని వెల్లడించారు. కలెక్టరేట్‌లో కొంత స్థలం ట్రెజరీ అధికారులకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించినట్లు ఖజానా శాఖాధికారులు తెలిపారు.

విద్యార్థులను మోసం చేశారంటూ సీఎంపై ఫిర్యాదు

ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించి నమ్మకద్రోహం చేశారని.. అయనపై కేసు నమోదు చేయాలంటూ టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్ విశాఖపట్నం ఎంవీపీకాలనీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతిని నాలుగున్నరేళ్లుగా సుమారు 7.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుకు తరలిపోయారన్నారు. దాదాపు 120 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. 82 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 40 లక్షల మందికి మాత్రమే అమ్మఒడి రూ.13వేలు చొప్పున ఇచ్చారన్నారు. ఉన్నత చదువులకు ఎంతైనా సరే ఇచ్చి ఉచితంగా చదవిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఇలా అబద్ధపు హామీలతో విద్యార్థులందరిని మోసం చేశారని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా కూడా పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నామని పేర్కొన్నారు.

మరో ఐఫోన్ల ప్లాంట్‌కు టాటాలు రెడీ..

ఐఫోన్ల తయారీకి విస్ట్రాన్ ప్లాంటును కొనుగోలు చేసిన టాటా గ్రూప్ ఇప్పుడు మరో ప్లాంట్ నెలకొల్పేందుకు సిద్ధమవుతోంది. కర్ణాటకలోని ఈ ప్లాంట్ కొనుగోలు ద్వారా ఐఫోన్ల తయారుచేసే తొలి భారత కంపెనీగా అవతరించిన టాటా గ్రూప్.. దేశంలోనే అతిపెద్ద ఫ్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. భారత్‌లో తన వ్యాపారాన్ని మరింత విస్తరించాలన్న యాపిల్ లక్ష్యానికి అనుగుణంగా టాటా గ్రూప్ ఈ అడుగులు వేస్తోంది. తమిళనాడులోని హొసూరులో ప్రతిపాదిత కొత్త ఫ్యాక్టరీ నెలకొల్పాలని భావిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు.

రెండేళ్లలోపే కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయాలని టాటా గ్రూప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కర్ణాటకలో ఉన్న ప్లాంట్ కంటే పెద్ద ప్లాంటును నెలకొల్పి, తద్వారా సుమారు 50 వేల మందికి ఉపాధి కల్పించాలని టాటా గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుందని సమాచారం. ఇందులో 20 అసెంబ్లీ లైన్లు ఉంటాయని తెలుస్తోంది. 12-18 నెలల్లోపే కొత్త ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిసింది. చైనా నుంచి తన అసెంబ్లింగ్, విడిభాగాల తయారీని ఇతర దేశాలకు విస్తరించాలని భావిస్తున్న యాపిల్.. ఇందుకోసం భారత్, థాయ్‌లాండ్, మలేసియా దేశాల్లో ఉన్న భాగస్వాములతో కలిసి సప్లయిను పెంచాలని భావిస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా టాటా కొత్త ప్లాంటును నెలకొల్పాలనుకుంటోంది. అయితే, దీనిపై అటు యాపిల్ గానీ, ఇటు టాటా ప్రతినిధి గానీ స్పందించలేదు.

ప్రస్తుతం హొసూరులో ఐఫోన్ మెటల్ కేసింగ్‌ల తయారీ ప్లాంట్ సైతం టాటాల చేతిలోనే ఉంది. ఇక్కడ ఉత్పత్తిని పెంచేందుకు నియామకాలు చేపడుతోంది. కేవలం యాపిల్ ఫోన్ల అసెంబ్లింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా యాపిల్ ఉత్పత్తులతో కూడిన 100 రిటైల్ స్టోర్లు ఏర్పాటు చేయాలని కూడా టాటా గ్రూప్ చూస్తోంది. తన వంతుగా యాపిల్ ఇప్పటికే దేశంలో రెండు అతిపెద్ద రిటైల్ స్టోర్లు ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరో మూడింటిని నెలకొల్పాలని చూస్తోంది.

తొలి బుల్లెట్ రైలు స్టేషన్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించిన కీలక సమచారాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్ పంచుకొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా అహ్మదాబాద్‌లోని సబర్మతి మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ హబ్‌లో తొలి బుల్లెట్ రైలు కోసం నిర్మించిన స్టేషన్ పిడియోను ఆయన షేర్ చేశారు. ముంబయి-అహ్మదాబాద్ మధ్య దేశంలోనే తొలిసారి హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే.

అహ్మదాబాద్ స్టేషన్‌ను జంట భవనాలుగా రూపొందించారు. పీట గోడలపై ఉప్పు సత్యాగ్రహం సన్నివేశాలకు సంబంధించిన భారీ చిత్రాలను ఏర్పాటు చేశారు. ఈ స్టేషన్ మొత్తం విస్తీర్ణం 1,33,000 చదరపు మీటర్లు. దీనిలో ఆఫీసులు, వాణిజ్య కార్యాలయాలు, రిటైల్ స్టోర్లు ఏర్పాటు చేసుకొనే విధంగా నిర్మించారు. ఈ మొత్తం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.

మరోవైపు ముంబయిలో బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ స్టేషన్ సివిల్ వర్క్స్ దాదాపు 15శాతం పూర్తయ్యాయని గత నెల నేషనల్ హైస్పీడ్ కార్పొరేషన్ వెల్లడించింది. ఈ ప్రాజెక్టులోని ఏకైక అండర్‌గ్రౌండ్ స్టేషన్ ఇదే. 16 కోచ్‌ల బుల్లెట్ రైలు కోసం నిర్మించిన ఈ స్టేషన్‌లో ఆరు ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి.

రెండు ఆర్థిక కేంద్రాలను అనుసంధానిస్తూ 508 కిలోమీటర్ల మేరకు ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. పీటల్లో 448 కిలోమీటర్ల ప్రయాణం ఎత్తైన కారిడార్‌పై జరుగుతుంది. మరో 26 కిలోమీటర్లు సొరంగ మార్గాల్లో, 10 కిలోమీటర్లు వంతెనలపై, 7 కిలోమీటర్లు ఫూట్ మార్గాల్లో ఉంటుంది.

రోడ్డు వేసి.. నకిలీ టోల్ ప్లాజా కట్టి.. : గుజరాత్‌లో ఘరానా మోసం

అహ్మదాబాద్: గుజరాత్‌లో మరోసారి 'నకిలీ' వ్యవహారం కలకలం రేపింది. మోర్బీ జిల్లాలో కొందరు మోసగాళ్లు బైపాస్ రోడ్డును నిర్మించి.. మధ్యలో టోల్ ప్లాజా ఏర్పాటు చేశారు. ఏకంగా ఏడాదిన్నర పాటు వాహనదారుల నుంచి టోల్ వసూలు చేసి రూ. కోట్లు దండుకున్నారు. వివరాల్లోకి వెళితే..

మోర్బీ, కచ్ జిల్లాలను కలిపే 8వి నంబరు జాతీయ రహదారిపై వాఘనిసియా టోల్ ప్లాజా ఉంది. అయితే ఈ టోల్ ప్లాజా తగలకుండా ఉండేందుకు కొందరు వాహనదారులు పక్కనే ప్రత్యామ్నాయంగా ఉన్న మరో మార్గంలో వెళ్తుండేవారు. దీన్ని గమనించిన కొందరు మోసగాళ్లు.. ఈ మార్గంలో నిరుపయోగంగా ఉన్న ఓ సిరామిక్ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారు. దానికి ఇరువైపులా పైవే వరకు బైపాస్ రోడ్డును నిర్మించి.. ఫ్యాక్టరీలో టోల్ ప్లాజాను ఏర్పాటు చేశారు.

దాదాపు ఏడాదిన్నర నుంచి ఈ 'నకిలీ టోల్ ప్లాజా'ను నడిపిస్తున్నట్లు సమాచారం. పైవేపై ఉన్న టోల్ ప్లాజా ఛార్జీల కంటే తక్కువగా వసూలు చేయడంతో వాహనదారులు కూడా

దీనిపై ఎవరికీ ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది. దీనిపై ఇటీవల స్థానిక మీడియాల్లో వార్తలు రావడంతో ఈ నకిలీ టోల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో స్థానిక అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఐదుగుర్ని అరెస్టు చేశారు. నిందుతుల్లో ఒకరు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కాగా.. పాటిదార్ వర్గానికి చెందిన ప్రముఖ నేత కుమారుడు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఏడాదిన్నర కాలంలో ఈ నకిలీ టోల్ ప్లాజాతో నిందితులు వాహనదారుల నుంచి దాదాపు రూ.75కోట్లు వసూలు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు సమాచారం. అయితే దీని గురించి స్థానిక అధికారులకు తెలిసినా.. ఎలాంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కాగా.. గుజరాత్‌లో ఇలా 'నకిలీ' వ్యవహారం వెలుగులోకి రావడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల దాహోద్ జిల్లాలో ఓ నకిలీ ప్రభుత్వ ఆఫీసు గుట్టు బయటపడింది. దాన్ని ఛేదించగా.. జిల్లాలో అలాంటివి మరో ఆరు నకిలీ కార్యాలయాలున్నట్లు తెలిసి పోలీసులు విస్తుపోయారు. ప్రభుత్వ ఆఫీసులంటూ ప్రజలను నమ్మించి నిందుతులు గత కొన్నేళ్లుగా రూ.18కోట్లు వసూలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సహా పలువుర్ని పోలీసులు అరెస్టు చేశారు.

అద్వైత సిద్ధాంతాన్ని ప్రచారమే నా జీవితి లక్ష్యం- జార్జి మోర్

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): స్వదేశంలో ఉంటున్నవారమే ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న వేళ ఆస్ట్రేలియా కి చెందిన జార్జి మోర్ అనే పాశ్చాత్య యువతి మన భారతదేశ సంస్కృతి,సాంప్రదాయ,ఆచార వ్యవహారాల మీద ఆసక్తి తో శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారి అద్వైత సిద్ధాంత లక్ష్యాన్ని ప్రచారం చెయ్యడానికి ఒడిస్సా రాష్ట్రంలో పూరీ నుండి రామేశ్వరం వరకు పాదయాత్ర చేస్తూ శుక్రవారం నాడు యలమంచిలి పట్టణం భవనం పీఠిలో గల వేదపాఠశాలకి చేరుకుని వేదపాఠశాల, గోశాల సందర్శించారు.అనంతరం ఆమెను పాఠశాల గురువు కులకర్ణి, పాఠశాల విద్యార్థులు తమ మంత్రోచ్చారణలతో ఆమెను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలా పాదయాత్ర చేస్తూ భారతదేశం, వేదాలు చాలా గొప్ప వని వాటి ప్రాముఖ్యత తెలుసుకోవడం ప్రతి ఒక్కరి భాద్యతని అంతే కాకుండా వేద పండితుల వేద ఆశీర్వచనం పొందడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తను చేస్తున్న ఈ పాదయాత్రకి వేదఆశీస్సులు చాలా శక్తినిచ్చా యన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ సభ్యులు సన్యాసి బాబు, విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు కట్టా సత్యనారాయణ, పదాల శ్రీరాములు సమరత పొందెషన్ సభ్యులు సత్యనారా యణ వేదపాఠశాల కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణ మూర్తి , రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేకే రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ సీతక్కారాయణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తరం నియోజకవర్గం సమన్వయకర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు జన్మదిన సందర్భంగా విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బొడ్డేటి కాశి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

పరవాడలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ మంత్రి బండారు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్ వద్ద శ్రీ ఆర్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శుక్రవారం మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఏఎస్ రాజు, డాక్టర్ బాలకృష్ణ, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రం లో విద్యాలక్ష్మీకి పంచామృత అభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విద్యాలక్ష్మీకి పంచామృత అభిషేకాలు,అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా విద్యాలక్ష్మీకి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులను ఆదుకోవాలి : జిల్లా మార్కా ప్రధాన కార్యదర్శి లెంక శ్రీరామ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మిచాంగ్ తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి పూర్తి నష్టపరిహారం అందలేదు. రైతులకు కంటి తుడుపుగా అరకర సహాయం చేయడం జరిగింది. అదే విధంగా ఈ తుఫాన్ ప్రభావం వలన ఎంతోమంది రైతు కూలీలు ఉపాధి కోల్పోయి చాలా ఇబ్బందులకు గురికావడం జరిగింది. రైతు కూలీలకు ఒక్కొక్క రైతు కూలీకి 5 వేల రూపాయలు చొప్పున ఇచ్చి ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి లెంక శ్రీరామ్ డిమాండ్ చేశారు.

పురపాలక సంఘంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రస్తుతం ప్రాసెస్ లో ఉన్న పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని, అలానే చేపట్టాల్సిన అత్యవసర అభివృద్ధి పనులను కూడా సత్వరమే ప్రారంభించి త్వరిత గతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశించడం జరిగినది. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎలాంటి అలసత్వం వహించ కుండా అనుకున్న సమయంలోపు పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, కమిసనర్ జే రామ అప్పల నాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండవల్లి బాలకృష్ణ, కౌన్సిలర్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న అయ్యప్ప ఆశ్రమ స్వాములు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ సంఘం అయ్యప్ప స్వాములు శుక్రవారం శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. అయ్యప్ప మాలధారులు 41 రోజులు దీక్ష పూర్తిచేసుకుని స్థానిక శ్రీ గౌరీ సైకుసంఘం ఆశ్రమ అయ్యప్ప స్వాములు వంద మంది, ఆశ్రమ నిర్వాహకులు కొణతాల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో..శబరిమల వెళ్లేముందు అనవాయితీ ప్రకారం శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకొని హారతి తీసుకొని అమ్మవారిని స్తుతిస్తూ భక్తి పాటలు ఆలపించారు. దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ఆశ్రమ గురు స్వాములు కాంగ్రెసుల సీతారామ బాబ్జి, మల్ల నూరిబాబు, కోలపర్తి కన్నబాబు, పీలా శ్యాం, పీలా రాముడు (శివశక్తి) లకు శాలువాలు వేసి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. స్వాములందరికీ అమ్మవారి ఆశీర్వాదం, ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు కొణతాల పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. ధర్మకర్తల మండలి ఆహ్వానం మేరకు విచ్చేసిన స్వాములందరికి అమ్మవారి ఆశీర్వాదం అందించిన దేవస్థానం వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, అవకాశమున్న రోజుల అమ్మవారి ఆలయ నిర్మాణానికి తమవంతు విరాళాలు అందించాలని కోరారు. చైర్మన్ కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ నూకాంబిక ఆలయం పునర్నిర్మాణం తర్వాత మరో 500 సంవత్సరాలు అమ్మవారి ఆలయం చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్మాణం జరుగుతుందన్నారు. .భక్తులు ఎవరైనా తమ విరాళాలు అందించదం ద్వారా తాము కూడా ఈ మహాయజ్ఞం లో పాలుపంచుకోవచ్చని విజ్ఞప్తి చేశారు.

తుఫాన్ బాధితులకు నష్టపరిహారం అందేలా చూడాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అగ్రికల్చర్ ఆఫీసర్ రంగా చారి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరయ్యారు. సమావేశంలో తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుల పంటలు ఎన్ని హెక్టార్లు నష్టపోయారు సర్వే చెయ్యాలని, తక్షణమే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి,అలాగే ప్రభుత్వం అందించే నష్టపరిహారం త్వరగా అందేలా అధికారులందరూ కృషి చెయ్యాలి అని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండలి చైర్మన్ మొల్లి అప్పారావు, వ్యవసాయ మండల సలహా సభ్యులు, అగ్రికల్చర్ అధికారి ఏజి , వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి డిగ్రీ కాలేజీలో ఈ నెల 15 వ తేదీ జాబ్ మేళా

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పార్వతీపురం లోని గాయత్రి డిగ్రీ కాలేజీలో ఈ నెల 15న అనగా శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ మేళా కు 16 కంపెనీ ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగినది. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బి.టెక్, ఎంఎస్సి చదివిన అభ్యర్థులు అర్హులు అని వారు తమ వివరములు skilluniverse.apssdc.in వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్ గారు తెలిపారు. ఈ జాబ్ మేళ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి యూ.సాయి కుమార్,గాయత్రి కళాశాల కరస్పాండెంట్ మణి కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరములు కోసం 6305110947, 6303493720 నంబర్లను సంప్రదించాలన్నారు.

శ్రీ సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా స్థానిక నుంకరమెట్ట వద్ద వేంచేసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయాన్ని శుక్రవారం అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ దాడి రత్నాకర్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన రత్నాకర్ ని ఆలయ కమిటీ చైర్మన్ కె.ఎం.నాయుడు, కమిటీ సభ్యులు తదితరులు సాదరంగా స్వాగతం పలికి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ కి తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి చిత్ర పటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కె.ఎం.నాయుడు, శ్రీ జగన్నాధస్వామి గుడి వైస్ చైర్మన్ దాడి ఈశ్వరరావు, శిలపరెడ్డి బాబీ, యల్లపు శ్రీనివాసరావు, సత్యనారాయణ స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ మారిశెట్టి శ్రీను, యింటి శ్రీనాథ్, కోరిబిల్లి అరుణ్, వేగి పవన్‌కుమార్, ఆడారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి వెండి కవచ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం దిబ్బవీధి, కొబ్బరితోట వద్ద వెలసిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి వెండి లక్ష్మీనరసింహస్వామి కవచం , లక్ష్మి అండాల్ అమ్మవారికి వెండి చీర అలంకరణ మహోత్సవం ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మహోత్సవానికి సంబంధించిన పోస్టర్ స్థానిక లక్ష్మీనారాయణనగర్‌లో గల డీవీఆర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 80వ వార్డు ఇన్‌చార్జి కొణతాల భాస్కరరావు, ఆలయ నిర్వాహకులు మల్ల రామచంద్రరావు, దాడి సత్య నారాయణ, దాడి రాము, సూరిశెట్టి జగన్నాథ రవి, దార్ల శ్రీనివాసరావు, వి. రాజేంద్ర, సిలపరెడ్డి బాబీ, చొక్కపాటి చిన రాజారావు, ఇంటి శ్రీనాథ్, సిలపరెడ్డి బాబీ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని ప్రభుత్వం అందిస్తుంది

చోడవరం, (విశాఖ సమాచారమ్): తుఫాను మూలంగా చోడవరం మండలం భోగాపురం గ్రామంలో శారదా నది బ్రిడ్జిలను పీట మునిగిన వరి పంటల ను ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మిచంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, తగిన పరిహారాన్ని అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులు పాడైన వరి కంకులను, పీట మునిగిన పంటలను చూపించారు.

ఏడు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా మాడుగుల మండలం శంకరం పంచాయితీ లో ఏడు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. ఊరక గెడ్డ ఉధృతి మూలంగా పంచాయితీ లో గల కొత్తవలస, వెలగలపాడు, గొవ్వూరు, తాడివలస, రాయపాలెం, రాజంపేట, మామిడిపాలెం గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. దీంతో అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ సర్పంచ్ సొలం రమేష్ చెప్పారు. ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

రోడ్డుపై గుంటలు పరిశీలించిన ఎమ్మెల్యే

చోడవరం, (విశాఖ సమాచారమ్): మీచాంగు తుఫాన్ మూలంగా చోడవరం మెయిన్ రోడ్డు పై దెబ్బతిన గుంటలను పరిశీలించి రోడ్డపై నిలిచి ఉన్న నీరును తొలగించాలని రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని అధికారులను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన రోడ్డును పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. రోడ్డపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని చెప్పారు.

ఆడుదాం ఆంధ్ర మస్కట్ ఆవిష్కరణ

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం వైసీఆర్పీ పార్టీ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆడుదాం ఆంధ్ర మస్కట్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం డిసెంబర్15 నుంచి 3ఫిబ్రవరి 2024 వరకు జరిగే ఆటల పోటీల్లో 15 సంవత్సరాలు దాటిన పురుషులు, స్త్రీలు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం లో డ్రైడే డ్రైడే లో భాగంగా వార్డు ప్రజలకు అవగాహన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ హాజరై ప్రస్తుత వాతావరణము బట్టి మనం ఉండాలని, మలేరియా డెంగి జ్వరాలకు దూరంగా ఉండి, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని, ఎకో ఫ్రెండ్లీ నకు అందరూ సహకరించాలని, వార్డ్ ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం , ఏ. ఎమ్ .హెచ్ .ఓ. రవి , సానిటరీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, డ్రాక్రా మహిళలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతదేశం యొక్క ఉత్పత్తి యొక్క వృద్ధిపై గౌరవ రైల్వే శాఖామంత్రి ప్రెస్ కాన్ఫరెన్స్

దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక ప్రధాన దశ గా మారింది. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో తయారీ రంగం 40-50 సంవత్సరాలు స్థిరంగా తగ్గిపోయింది లేదా ఇబ్బందుల్లో ఉంది.

అతి త్వరలో 1 ట్రిలియన్ డాలర్ల ఎగుమతులకు సిద్ధంగా వున్నాము .ఇప్పుడు ఆ పరిస్థితికి మేము చేరుకున్నాము.

నేడు మన ఎగుమతులు 762 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇందులో 453 బిలియన్ డాలర్ల-వస్తువుల ఎగుమతి, 309 బిలియన్ డాలర్లు - సేవల ఎగుమతి, దేశంలో కనీసం 2 రెట్లు సాధారణంగా ఉపాధి సృష్టించబడుతుంది.

ఇంతకుముందు నెలకు దాదాపు 6 లక్షలు (సంవత్సరానికి 70 లక్షలు) ఉండే ఉపాధి నేడు సగటున నెలకు 14-15 లక్షలకు (సంవత్సరానికి 1 కోటి 80 లక్షలు) తగ్గింది.

ఒక వేళ మనం 10-12-15 సంవత్సరాల క్రితం మాట్లాడినట్లయితే, గరిష్ట ఎగుమతి పెట్రోలియం, తరువాత ఇతర సాంప్రదాయ వస్తువులను ఎగుమతి చేయాలి.

అయితే, కొత్త వస్తువులు వేగంగా ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి. మొబైల్ ఫోన్‌ల ఎగుమతి గత సంవత్సరం 11 బిలియన్ డాలర్లు (సుమారు రూ.90,000 కోట్లు). ఈ ఏడాది మొబైల్ ఫోన్ల తయారీ దాదాపు 50 బిలియన్ డాలర్లు (సుమారు రూ.4,00,000 కోట్లు) ఉండబోతోంది. ఎగుమతులు 15 బిలియన్ డాలర్లు (రూ.1,25,000 కోట్లు) మించిపోతాయి.

ఇంతకుముందు, బొమ్మలు మాత్రమే దిగుమతి చేసుకునేవి. నేడు బొమ్మల ఎగుమతులు రూ.4,000 కోట్లకు చేరుకున్నాయి.

ఈ 2022-23 ఎగుమతి డేటాను చూసినట్లయితే:

పెట్రోలియం - 97 బిలియన్ డాలర్లు, ఫార్మాస్యూటికల్స్ - 19 బిలియన్ డాలర్లు, టెలికాం పరికరాలు - 12 బిలియన్ డాలర్లు, ఎలక్ట్రికల్ మెషినరీ - 11 బిలియన్ డాలర్లు, అల్యూమినియం - 8 బిలియన్ డాలర్లు, మోటారు వాహనాలు - 8.7 బిలియన్ డాలర్లు, ఎలక్ట్రానిక్ భాగాలు - 4 బిలియన్ డాలర్లు, ఇనుము మరియు ఉక్కు - 13 బిలియన్ డాలర్లు.

టిడికె (జపనీస్ కంపెనీ) భారతదేశంలో మొబైల్ ఫోన్ బ్యాటరీలను తయారు చేస్తామని ప్రకటించింది. మొబైల్ ఫోన్‌లకు ఉపయోగించే కేసింగ్‌ను నేడు టాటా తయారు చేస్తోంది.

డిసెంబర్ 21 న నాడు -నేడు పనుల గ్రాండ్ లాంచింగ్

విజయనగరం: మొదటి విడత నాడు -నేడు క్రింద చేపట్టిన పనులన్నిటిని డిసెంబర్ 21 న మెగా లాంచింగ్ చేయనున్నారని, ఈ లోపల స్కూల్ మైంటెనెన్స్ ఫండ్ నుండి ఫినిషింగ్ పనులన్నిటిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నాడు నేడు క్రింద తొలి విడత లో 840 పాఠశాలను పూర్తి చేసామని , ఆ పనులలో అదనపు భవనాలతో పాటు టాయిలెట్స్ , తాగు నీరు, చిన్న చిన్న మరమ్మత్తులు, తదితర అభివృద్ధి పనులు చేపట్టామని, వాటన్నిటిని డిసెంబర్ 21 న ప్రారంభించి ఆయా స్కూల్స్ కు అంకితం చేయనున్నామని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో నాడు నేడు పనుల పురోగతి పై ఎం.ఈ.ఓ లు, ఇంజనీర్ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రివాల్వింగ్ ఫండ్ కోసం వివరాలను వెంటనే అప్లోడ్ చేయాలని, ఈ నెల 20 తర్వాత నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అదే విధంగా రెండవ దశ -బి క్రింద 700 అంగన్వాడీ కేంద్రాలను నిర్మించడానికి అంచనాలను వారం లోగా పంపించాలని తెలిపారు. రెండవ దశలో మొదటగా అంగన్వాడీ కేంద్రాలను పూర్తి చేయాలని, తదుపరి అదనపు తరగతి గదులు , మేజర్, మైనర్ మరమ్మత్తులను, కిచెన్ షెడ్లను చేపట్టాలని సూచించారు.

మధ్యాహ్న భోజన పథకం లో ఇచ్చే ఆహారం నాణ్యంగా ఉండేలా ఎం.ఈ.ఓ లు చూడాలని, ఏజెన్సీలకు గట్టి వార్నింగ్ ఇవ్వాలని, వెంటనే ఈ విషయంపై స్కూల్స్ లో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇటీవల కాలంలో ఎస్.ఎఫ్.ఐ సంఘం వారు ధర్నాలు చేస్తూ పాఠశాలలోని లోపాలతో కూడిన జాబితాను అందించారని, ముఖ్యంగా ఎం.డి.ఎం, టాయిలెట్స్, తాగు నీరు, పారిశుధ్యం, సబ్జెక్ట్ టీచర్స్ తదితర అంశాల పై విజ్ఞప్తి చేసారని తెలిపారు. ఇంజనీరింగ్ సహాయకులు, సంక్షేమ సహాయకులను వైతన్యం చేసి అన్ని పాఠశాలలలో మౌలిక వసతుల పై ఎం.ఈ.ఓ లు దృష్టి పెట్టాలని సూచించారు. సబ్జెక్ట్ టీచర్స్ ను సర్దుబాటు చేయాలని, గ్యాప్ లేకుండా అన్ని తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఇటీవల తుఫాన్ల సందర్భంగా 3 రోజుల పాటు పాఠశాలలకు సెలవులను ప్రకటించడం జరిగిందని, అయితే సిలబస్ పూర్తి చేయడానికి ఈ నెల లో వచ్చే సెలవులను రద్దు చేసి పాఠశాలను నడపాలని ఆదేశించారు. 10 వ తరగతి కోసం 100 రోజుల ప్రణాళిక తయారు చేయాలని, 10 పరీక్షల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో శత శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని, ముఖ్యంగా రెసిడెన్షియల్ స్కూల్స్ లో తప్పనిసరిగా 100 శాతం ఫలితాలు రావాలని అన్నారు. వెనుకబడి ఉన్న సబ్జక్ట్ లో ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, పరీక్ష ప్రాతిపదిక గానే ఇక పై తరగతులు నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశం లో డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి, ఐ.సి.డి.ఎస్ పి.డి శాంత కుమారి, ఎం.ఈ.ఓ లు, ఎఇ.ఈ.,ఏ.ఈ లు పాల్గొన్నారు.

యూపీఐ యూజర్లకు ఆర్బీఐ గుడ్ న్యూస్- ఆస్పత్రులు, విద్యాసంస్థలకు 5 లక్షల వరకూ చెల్లించేలా

దేశంలో ఆన్ లైన్ చెల్లింపులు ఏటికేడాది పెరుగుతున్నాయి. అదే సమయంలో మోసాలు కూడా పెరుగుతున్నాయి. దీంతో ఆర్బీఐ యూపీఐ చెల్లింపు విధానంలో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ మార్పులు చేర్పులు చేస్తోంది. ఇదే క్రమంలో ఇవాళ జరిగిన ఆర్బీఐ ద్రవ్య పరపతి సమీక్షలో కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్పత్రులు, విద్యాసంస్థలకు చేసే చెల్లింపుల పరిమితిని భారీగా పెంచుతూ ఆర్బీఐ కీలక నిర్ణయం వెలువరించింది.

దేశంలో యూపీఐ సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఇవాళ రెండు ప్రకటనలు చేశారు. ఇందులో మొదటిది ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థకు సంబంధించి ఓ ప్రత్యేక నిర్ణయం కాగా.. మరొకటి యూపీఐ వ్యవస్థకు సంబంధించిందని మరొకటి ఉంది. మొదటి నిర్ణయం ప్రకారం ఇకపై ఆసుపత్రులు, విద్యా సంస్థలకు చేసే చెల్లింపులను ప్రస్తుతం ఉన్న లక్ష రూపాయల నుంచి 5 లక్షలకు పెంచారు. విద్య, ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాల కోసం ఎక్కువ మొత్తంలో యూజర్లు చెల్లింపులు చేయడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

మరోవైపు కొన్ని నిర్దిష్ట వర్గాలకు చేసే రిపీటెడ్ చెల్లింపుల కోసం ఆన్ లైన్ ఈ- ఇన్ మ్యాండేట్ పరిమితిని కూడా పెంచుతూ ఆర్బీఐ మరో నిర్ణయం తీసుకుంది. ఇందులో మ్యూచువల్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్‌, ఇన్సూరెన్స్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌లు, క్రెడిట్ కార్డ్ రీపేమెంట్‌లు ఉన్నాయి. ఇలా రిపీట్ పేమెంట్స్ చేసే పరిమితిని లక్ష రూపాయలకు పెంచారు. ప్రస్తుతం 15 వేలకు మించి తరచుగా చేసే పేమెంట్స్ కు అదనపు ప్రామాణీకరణ అవసరం అవుతుంది. దీన్ని ఇప్పుడు లక్షకు పెంచారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణం)

ఇరువది ఏడవ రోజు పారాయణము

త్రయోవింశాధ్యాయము

విష్ణుగణాలు చెప్పిన చోళ, విష్ణుదాసుల కథానంతరం, ధర్మదత్తుడు మరలా వారిని 'ఓ గణాధిపతులారా! జయ విజయులు వైకుంఠమందలి విష్ణుద్వారపాలకులని వినివున్నాను. వారెటువంటి పుణ్యం చేసుకొనడం వలన విష్ణుస్వరూపులై అంతటి స్థానాన్ని పొందారో తెలియజేయండి' అని అడగడంతో ఆ గణాధిపతులు చెప్పనారంభించారు.

జయ విజయుల పూర్వజన్మలు

కృతబిందుడి కూతురు దేవహూతి. ఆమె యందు కర్దమ ప్రజాపతి యొక్క దృక్ స్థలనం జగడం వలన ఇద్దరు కుమారులు కలిగారు. వారిలో పెద్దవాడు జయుడు, రెండో వాడు విజయుడు, వాళ్ళిద్దరూ కూడా విష్ణుభక్తి పరాయణులే అయ్యారు. అనంతరం అష్టాక్షరీ మంత్రాన్ని జపించడం వలన వాళ్లు విష్ణు సాక్షాత్కారాన్ని కూడా పొందారు. వేదవిదుల య్యారు. యజ్ఞాలు చేయించడంలో ప్రజ్ఞ గలవారుగా ప్రసిద్ధి చెందారు. అందువలన, మరుత్తుడనే రాజు పిరిద్రిని వద్దకు వచ్చి తన చేత యజ్ఞం చేయించవలసిందిగా వాంఛించాడు. అన్నదమ్ములిద్దరూ కలిసి వెళ్లి, ఒకరు బ్రహ్మ మరొకరు యాజకులుగా వుండి, ఆ యజ్ఞాన్ని దిగ్విజయంగా నెరవేర్చారు. సంతుష్టుడైన మరుత్తు, వారికి అగణితమైన దక్షిణలనిచ్చాడు. ఆ సొమ్ముతో ఆ అన్నదమ్ములు ఎవరికి వారుగా విష్ణుయజ్ఞం నిర్వర్తింపవలచారు. తదరంగా మరుత్తు ఇచ్చిన మహాదక్షిణను పంచుకోవడములో ఇరువురికీ తగాదాలు వచ్చాయి. ఇద్దరికీ చెరిసగం అనేది జయుడి వాదం కాగా, తనకు ఎక్కువగా వాటా కావాలని విజయుడు కోరాడు. ఆ వాదోపవాద క్రోధంతో జయుడు అలిగి 'నువ్వు మొసలివై పొమ్మని' శాపం పెట్టాడు. అంతటితో జయుడు ఊరుకోక 'అహంకారంతో శపించిన నువ్వు, సాహంకారియైన సామజమై పుడతావులే' అని ప్రతిశాపమిచ్చాడు. ఇలా పరస్పర శప్తులైన ఆ సోదరులిద్దరూ విష్ణార్చన చేసి ఆయనను సాక్షాత్కరింప చేసుకొనినవారై తమ శాపాలను, తత్ఫ్యూపరాలను విన్నవించుకుని శాపవిమోక్షణ ఆశ్రయించారు. "హే భగవాన్! నీకింతటి చేరువ భక్తులమైన మేము మొసలిగానూ, ఏనుగుగానూ పుట్టడం చాలా ఘోరమైన విషయం. కనుక మా శాపాల నుంచి మమ్ములను మళ్ళించు' అని మనవి చేశారు.

అందుకు మందహాసం చేస్తూ అంబుజనాభుడు 'జయ విజయులారా! నా భక్తుల మాటలు పొల్లుపోనివిధమే నా విధి. వాటిని అసత్యాలుగా చేసే శక్తి నాకు లేదు. పూర్వం ప్రహ్లాద వాక్యం కోసం స్తంభం నుంచి ఆవిర్భవించాను. అంబరీషుని వాక్యం ప్రకారం దశావతారాలను ధరించాను. అందువలన మీరు సత్యం తప్పనివారై మీ మీ శాపాలను అనుభవించి అంతర్లలో వైకుంఠాన్ని పొందండి' అని ఆదేశించడంతో తదా దేశాన్ని శిరసావహించి ఆ జయ విజయులిద్దరూ గండకీనది ప్రాంతాన మకర, మాతంగాలుగా జన్మించి, పూర్వ జన్మ జ్ఞానం కలవారై విష్ణు చింతనతోనే కాలం గడుపసాగారు. అలా వుండగా ఒకానొక కార్తీకమాసం ప్రవేశించింది. ఆ కార్తీకమాసంలో కార్తీకస్నానం చేయాలనే కోరికతో ఏనుగైన జయుడు గండకీ నదికి వచ్చాడు. నీటిలోనికి దిగించే తడవుగా అందులోనే మొసలిగా వుంటున్న విజయుడు ఏనుగును గుర్తించి దాని పాదాన్ని బలంగా నోటగరిచాడు. విడిపించుకోడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో గజజీవాదైన జయుడు విష్ణువును ప్రార్థించాడు. తలచినదే తడవుగా ప్రత్యక్షమైన తార్క్ష్యవాహనుడు తన చక్రాయుధాన్ని ప్రయోగించి ఆ కరిమకరాలు రెండింటినీ ఉద్ధరించి వారికి వైకుంఠ ప్రాప్తిని కలిగించాడు. తదాదిగా ఆ స్థలం హరిక్షేత్రంగా విరాజిల్లసాగింది. విష్ణు ప్రయుక్త చక్రాయుధం ఒరిపిడి వలన ఆ గండకినదిలోని శిలలు చక్ర దిహ్నాలతో కూడుకొన్నవయ్యాయి. ఓ ధర్మదత్తా! నీవే అడుగడిన వాసైన విష్ణు ద్వారపాలకులకు జయ విజయులు వారిద్దరే. అందువలన నీవు కూడా దంభమాత్సర్యాలను దిగనాడి, నమదర్శనుడివై సుదర్శనాయుధుడి చరణ సేవలను ఆచరించు, తులా, మకర, మేష సంక్రమణాలలో ప్రాతఃస్నానాలు ఆచరించు. తులసీవన సంరక్షణమందు నిష్ఠగలవాడివై ప్రవర్తించు. గోబ్రాహ్మణులను, విష్ణుభక్తులను సర్వదా సేవించు. కొర్ర ధాన్యము, పులికడుగు నీరు, వంగ మొదలైన వాటిని విసర్జించు. జన్మ ప్రభృతిగా నీవు అనుష్ఠిస్తున్న ఈ కార్తీక విష్ణుప్రతం కంటె దాన, తపో, యజ్ఞ తీర్థాలు ఏవీ కూడా గొప్పవి కావని గుర్తుంచుకో. ఓ విప్రుడా! వైవ ప్రీతికరమైన విష్ణు వ్రతాచరణం వలన నీవూ, నీ పుణ్యంలో సగభాగం అందుకొనడం వలన ఈ కలహ కూడా ధన్యులయ్యారు. ప్రస్తుతం మేము ఆమెను వైకుంఠానికి తీసుకుని వెడుతున్నాము' అని విష్ణుగణాలు ధర్మదత్తునితో హితవాది అతనిని పునఃనియమవ్రత నిష్ఠుడిని చేసి కలహా సమేతంగా విమానాన వైకుంఠానికి బయలుదేరారు.

నారదుడు చెబుతున్నాడు! 'పృథురాజా! అతి పురాతనమైన ఈ పుణ్యేతిహాసాన్ని ఏ మానవుడైతే వింటున్నాడో, ఇతరులకు వినిపిస్తున్నాడో, వాడు శ్రీ మహావిష్ణువు యొక్క సంపూర్ణానుగ్రహానికి పాత్రుడై విష్ణు సాన్నిధ్యాన్ని పొందదగిన జ్ఞానాన్ని పొందుతున్నాడు.

త్రయవింశోధ్యాయ సమాప్తః (ఇరువది మూడవ అధ్యాయము సమాప్తము)

చతుర్వింశోధ్యాయః

నారదుడు చెప్పినదంతా విని, ఆశ్చర్యమయుడైన పృథు చక్రవర్తి "హే దేవర్షి! ఇప్పుడు నువ్వు చెప్పిన హరిక్షేత్రం, గండకీ నదులు లాగానే గతంలో కృష్ణ, సరస్వతీత్వాది నదుల గురించి విన్నాను. ఆ మహా మహిమలన్నీ ఆ నదులకు చెందినవా? లేక, ఆ క్షేత్రాలకు చెందినవా? విశదపరచవే' అని కోరగా మరలా నారదుడు చెప్పసాగాడు. 'శ్రద్ధగా విను. కృష్ణానది సాక్షాత్తూ విష్ణుస్వరూపం. సరస్వతీనది శుద్ధ శివస్వరూపం. వాటి సంగమ మహత్మ్యం వర్ణించడం బ్రహ్మకు కూడా అసాధ్యమే అవుతుంది.

కృష్ణా- సరస్వతీ నదుల ప్రాదుర్భావము

ఒకానొక చాక్షుష మన్వంతరంలో, బ్రహ్మదేవుడు సహస్రవర్షత శిఖరాలపై సవనం చేసేందుకు సమాయత్తుడయ్యాడు, హరిహరులతో సహా సర్వదేవతలూ, మునులూ కూడా కలసి ఒకానొక వైపత ముహూర్తంలో బ్రహ్మకు యజ్ఞ దీక్ష నీయడానికి నిర్ణయించి- కర్త యొక్క కళత్రమయిన సరస్వతికి విష్ణుమూర్తి ద్వారా కబురు పంపారు. అయినా సరస్వతి సమయానికి అక్కడకు చేరుకోలేదు.

దీక్షా ముహూర్తం అతిక్రమించరాదనే నియమం వలన భృగుమహర్షి "హే విష్ణూ! సరస్వతి ఎందుకు రాలేదో తెలియదు. ముహూర్తం దాటిపోతోంది. ఇప్పుడేమిటి గతి?' అని ప్రశ్నించడంతో శ్రీహరి చిరునవ్వు నవ్వుతూ 'సరస్వతి రాని పక్షంలో బ్రహ్మకు మరి యొక భార్యయైన గాయత్రి దీక్షాపతిగా విధించండి' అని సలహా యిచ్చాడు. ఆ సలహాను శివుడు కూడా సమర్థించడంతో భృగువు గాయత్రిని రప్పించి, బ్రహ్మ యొక్క దక్షిణభాగంలో ముందుగా ఆమెను ప్రవేశ పెట్టి దీక్షావిధిని ఏర్పరిచాడు. ఆ విధంగా ఋషులందరూ కలిసి హరిహరుల సమక్షంలో బ్రహ్మకు దీక్షనీయడం పూర్తి చేయగానే అక్కడకు సరస్వతి చేరుకుంది. తన స్థానంలో దీక్షితురాలయి వున్న తన సవతిని గాయత్రిని చూసి మత్సరవతియై

స్వరోవాచ: శ్లో॥ అహమస్యా యత్రపూజ్యా భవిష్యంతి, పూజ్యానాంచవ్యతిక్రమః
ప్రేతీక్షత్ర భవిష్యంతి మర్త్యిం మరణం భయం ॥

'ఎక్కడైతే పూజార్హత లేనివారు పూజింపబడుతున్నారో, మరియు పూజనీయులు పూజింప బడడము లేదో - అక్కడ కరువు, భయము, మరణము అనే మూడు విపత్తులు కలుగుతాయి.

ఈ బ్రహ్మకు దక్షిణ భాగాన నా స్థానంలో ఉపవిష్టురాలైన ఉవిద ప్రజలకు కనుపించనటువంటి రహస్య నదీ రూపమును పొందుగాక! ఓ బ్రహ్మ విష్ణు, మహేశ్వరులారా! మీరందరూ ఈ యజ్ఞ వాటికలో పుండి కూడా, నా సింహాసనాన నాకన్నా చిన్నదానిని ఆసీనురాలిని చేశారు. గనక మీరు కూడా జడీభూత నదీరూపాలను పొందండి' అని శపించింది.

ఆ సరస్వతీ క్రుద్ధ వచనాలను వింటూనే, చివ్వున లేచిన గాయత్రి దేవతలు వారించుతున్నా నరే వినకుండా ఈ బ్రహ్మ నీకు ఏ విధంగా భర్తయో, అదే విధంగా నాకు కూడా భర్తేనని విస్మరించి ఆకారణంగా శపించావు గనుక నువ్వు కూడా నదీ రూపాన్ని పొందు అని ప్రతిశాపమిచ్చింది. ఈ లోపల హరిహరులా వాణిని సమీపించి- 'మేము నదులమయినట్లయితే లోకాలన్నీ అతలాకుతలమయి పోతాయి. గనుక, అవివేక భూయిష్టమైన నీ శాపాన్ని మళ్లించుకో'మన్నారు. కాని ఆమె వినలేదు. 'యజ్ఞాదిలో మీరు ఏప్పుళ్ళార పూజ చేయక పోవడం వలననే - నా కోప రూపంగా యాగం విఘ్నపడి ఆగమయ్యింది. పలుకుల పడతినైన నా మాట తప్పదు. మీరందరూ నదీరూపాలను ధరించి, మీ అంశలు జడత్వాన్ని వహించవలసినదే.

నవతులమైన నేను, గాయత్రీ కూడా నదులమై పశ్చిమాభిముఖంగా ప్రవహించబోతున్నాము' అని చెప్పింది. అమె మాటలు వింటూనే నకల దేవతాంశలూ జడాలుగానూ, రూపాలు నదులుగానూ పరిణమించాయి. ఆ సమయంలో విష్ణుమూర్తి కృష్ణానదిగానూ, మిగిలిన వారు ఇతరేతర నదీ రూపాలుగానూ మారిపోయారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు నదులై తూర్పుముఖంగానూ, వారి వారి భార్యలు నదులై- పశ్చిమాభిముఖంగానూ, ప్రవహించ నారంభించారు. గాయత్రీ, సరస్వతీ నదీ రూపాలు సావిత్రి అనే పుణ్యక్షేత్రంలో సంగమాన్ని పొందాయి.

ఈ యజ్ఞంలో ప్రతిష్ఠితులైన శివ, కేశవులు మహాబలుడు, అతిబలుడు అనే దేవతా స్వరూపులయ్యారు. సర్వపాపహారిణియైన ఈ కృష్ణానదీ ప్రకర్తృత్వాన్ని భక్తితో చదివినా, వినినా వినిపించినా - వారి వంశమంతా కూడా నదీ దర్శన స్నాన పుణ్యఫలవంతమై తరించిపోతుంది.

ఇరువది మూడు, ఇరువది నాలుగు అధ్యాయములు

ఇరువది ఏడవ (బహుళ ద్వాదశి) రోజు పారాయణము సమాప్తము

రక్తాన్ని పెంచే జ్యూస్‌లు



రక్తహీనత అనేది ఎర్ర రక్తకణాల సంఖ్య, హిమోగ్లోబిన్ పరిమాణంలో తగ్గుదల కారణంగా వచ్చే సమస్య. ఫలితంగా రక్తంలో ఆక్సిజన్ తగ్గుతుంది. ఇది వివిధ రకాల వైద్య, ఇతర రకాల వైద్య, భౌతిక కారకాల కారణంగా వచ్చే సమస్య. ఇతర అనారోగ్య సమస్యల కారణంగా వస్తుంది. దీంతో అనేక సమస్యలు ఎదురవుతాయి. అలా కాకుండా రక్తాన్ని పెంచే ఫుడ్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో ఇప్పుడు ఈ ఆర్టికల్‌లో తెలుసుకుందాం.

సాధారణంగా, విటమిన్ బి 12, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపం వల్ల వ్యక్తుల్లో రక్తహీనత ఏర్పడుతుంది. జెనెటిక్ డిస్పోజిషన్స్, ఎండోక్రైన్ డిజార్డర్స్ కూడా రక్తహీనతకు దారితీసే కారకాలు. ఆయుర్వేదం ప్రకారం, శరీరంలో అనహజమైన దిశలో ప్రవహించే విక్రత పిత్త దోషం వల్ల పోషకాహార లోపాలు ఏర్పడతాయి.

రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు ఆహారంలో ఇనుము, విటమిన్ బి 12 ఎక్కువగా ఉండే పదార్థాలను తినడం, చిప్స్, ఊరగాయలు, పులియబెట్టిన ఆహారాలు, చేపలు, మొదలైన పులుపు, కారం, ఉప్పగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండడం తప్పనిసరి. దానిమ్మ, జామకాయ, నారింజ, ఆత్తిపండ్లు, యాపిల్స్, బచ్చలికూర, బీట్‌రూట్, టమాట, క్యాబేజీ వంటి పండ్లు, కూరగాయలను క్రమం తప్పకుండా భోజనంలో చేర్చుకోవాలి. పప్పులు, మాంసాలు, మొంతులు, నువ్వులు, ధనియాల వంటి విత్తనాలు తీసుకుంటే మంచిది. ఎండు కంటే ఇందులో ఐరన్, ముఖ్య పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

తిప్పతీగ, లోధ్రా, మండూర, పునర్నవ వంటి ఆయుర్వేద మూలికలు కూడా రక్తహీనతను తగ్గిస్తాయి. ఉత్తమ ఫలితాల కోసం ఆయుర్వేద నిపుణులని సంప్రదించిన తర్వాత తీసుకో వాలని అంటారు.

దానిమ్మ గూస్బెర్రి, నారింజ, ఆత్తిపండ్లను, యాపిల్స్ వంటి పండ్లు, కూరగాయల రసం తీసుకోవాలి. బచ్చలికూర, బీట్‌రూట్, టమాటో, క్యాబేజీ వంటి పదార్థాలతో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచేందుకు స్మూతీ తయారు చేయండి. మొంతులు, నువ్వులు, ధనియాలను కూడా రసంలో వేయొచ్చు. ఎందుకంటే, అవి ఇనుము, ముఖ్య పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి రక్తహీనత రోగులకు సహాయపడతాయి. ప్రూనే జ్యూస్ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచే అద్భుత మొక్క ఆధారిత డ్రింక్. తిప్పతీగ కూడా రక్తహీనత సమస్యను దూరం చెస్తుందట.

సిట్రస్ జ్యూస్, విటమిన్ సి ఎక్కువగా ఉండే ఇతర ఆహారాన్ని అదే టైమ్‌లో ఐరన్ ఎక్కువగా తీసుకోవడం ద్వారా మీరు మీ శరీరంలో ఐరన్ గ్రహించే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఆరెంజ్ జ్యూస్, ఇతర సిట్రస్ డ్రింక్స్‌లో విటమిన్ సి ఉంటుంది. ఇది మీ శరీరంలోని ఐరన్ గ్రహించడాన్ని మెరుగు పరుస్తుంది. బ్రోకలీ విటమిన్ సి కి మంచి మూలం.

గుండెనొప్పి వచ్చేముందు కనపడే లక్షణాలు

ఈ మధ్యకాలంలో హృదయ సంబంధిత సమస్యలు ఎక్కువై పోయాయి. ముఖ్యంగా మహమ్మారి వచ్చినప్పటి నుండి కూడా చాలా మంది హృదయ సంబంధిత సమస్యలతో సతమతమవుతున్నారు. ఏది ఏమైనా మనం తీసుకునే ఆహారం, సరైన జీవన విధానం బాగుంటే తప్పకుండా ఆరోగ్యం బాగుంటుంది.

హార్ట్ ఎటాక్ అనేది సాధారణంగా కార్డియో వాస్కులర్ సమస్య. విశ్వ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. పురుషులు మరియు మహిళలు కూడా హార్ట్‌ఎటాక్ సమస్యలతో బాధ పడుతున్నారు. అయితే పురుషులతో పోల్చి చూస్తే మహిళలకు ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. వాళ్లలో సివియర్‌గా ఉంటుంది అని తెలుస్తోంది. అయితే పురుషుల్లో హృదయ సంబంధిత సమస్యలను డిటెక్ట్ చేయొచ్చు.

కానీ మహిళల్లో సమస్యను డిటెక్ట్ చేయడం కాస్త కష్టమే అని రీసెర్చర్లు అంటున్నారు. ముందుగా లక్షణాలను గుర్తించి మెడికల్ సపోర్ట్ తీసుకోవడం తో కొంత పర్సాలేదు అంటున్నారు నిపుణులు. అయితే ఈ రోజు మనం హృదయ సంబంధిత సమస్యల గురించి ఎన్ని విషయాలు తెలుసుకుందాం. ముఖ్యంగా మహిళల్లో వచ్చే హృదయ సంబంధిత సమస్యల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చూసేద్దాం. నిజంగా హృదయ సంబంధిత సమస్యలు చాలా సడన్‌గా వస్తాయి. దీని వల్ల కనుక్కోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాంటి మెడికల్ సపోర్ట్ కూడా ఉండదు. సాధారణంగా పురుషుల హృదయం కంటే మహిళల హృదయం చిన్నగా ఉంటుంది. అలానే గుండెల్లో ఉండే వాల్వ్ చాలా సన్నగా ఉంటాయి. దీనితో పురుషుల్‌ కంటే కాంపేర్ చేసుకుంటే మహిళల్లో పది శాతం రక్తం తక్కువ పంపింజే అవుతుంది. అదే విధంగా మహిళలు ఎక్కువ ఒత్తిడికి కూడా గురవుతుంటారు. దీంతో పల్స్ రేటు పెరిగిపోతుంది.

అప్పుడు రక్తంని గుండె ఎక్కువ పంప్ చేస్తుంది. అదే ఒకవేళ పురుషుడు ఒత్తిడికి గురైతే బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. అయితే బయోలాజికల్ పరంగా చూసుకున్నట్లయితే మహిళలు హృదయ ఆరోగ్యానికి మరింత శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే హార్ట్ ఎటాక్లని ముందుగా గుర్తించడం కష్టం.

మహిళల్లో వచ్చే సమస్యలు: అయితే మహిళల్లో వచ్చే అనారోగ్య సమస్యల గురించి ఇప్పుడు చూద్దాం. మహిళల్లో కార్డియో వాస్కులర్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అలానే ఎండో మెట్రియాసిస్, ఓవరీ డిసీజ్, డయాబెటిస్, హైబీపీ (ప్రెగ్నెన్సీ సమయంలో రావడం లాంటి వాటి వల్ల హార్ట్ ఎటాక్ చాన్సులు ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా మహిళలు హైబీపీ, హై బ్లడ్ షుగర్ లెవెల్స్, హై కొలెస్ట్రాల్ లెవెల్స్ స్మోకింగ్ అండ్ ఒబెసిటీ సమస్యలనే పురుషులులాగే ఎదుర్కొవాల్సి వస్తుంది. కనుక పురుషులతో కంపేర్ చేసి చూస్తే మహిళల్లో హార్ట్‌ఎటాక్ సమస్యలు ఎక్కువ అవుతాయి.

మహిళలకి ఇబ్బంది ఉండదా: సాధారణంగా మనం సినిమాల్లో చూసినట్లయితే హార్ట్‌ఎటాక్ రాగానే చెస్ట్ పెయిన్ వస్తుంది ఎందుకంటే బ్లడ్ ఫ్లో గుండెలో తగ్గుతుంది. కానీ మహిళలకి హార్ట్‌ఎటాక్ సమయంలో చెస్ట్ పెయిన్ రాదు. ఇతర కొన్ని లక్షణాలు వాళ్ళలో కనిపిస్తాయి. దీని కారణంగా ట్రీట్‌మెంట్ చేయడం కూడా కష్టం అవుతుంది.

ఎందుకంటే లక్షణాలని గుర్తించలేరు కాబట్టి దీని కారణంగా మరింత ప్రమాదంగా మారుతుంది. కొందరు మహిళల్లో చెస్ట్‌లో నొప్పి ఉండే అవకాశం ఉంటుంది. హార్ట్ ఎటాక్ రావడానికి కొన్ని వారాల ముందు చెస్ట్ పెయిన్ వచ్చే అవకాశం ఉంటుంది. కానీ దానిని గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే చాలా తక్కువ మందిలో మాత్రమే ఈ లక్షణాన్ని మనం గుర్తించవచ్చు.

వయసు ప్రభావం: మహిళలు బాగా పెద్దవాళ్ళు అయినప్పుడు ఈ సమస్యలు వస్తాయి. ఈస్ట్రోజన్ లెవెల్స్ హృదయ సంబంధిత సమస్యలు రాకుండా చూసుకుంటాయి. 60 ఏళ్ళు వచ్చే సరికి ఈస్ట్రోజన్ లెవెల్స్ తగ్గుతాయి. దీని కారణంగా కార్డియో వాస్కులర్ సమస్యలు దెవలప్ అవుతాయి. సైగా ఆ వయసు దేరుకునేటప్పటికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్ చాలా ప్రమాదకరంగా మారుతుంది.

మహిళల్లో హార్ట్ ఎటాక్ యొక్క లక్షణాలు : ఇక మనం మహిళల్లో హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ఎలాంటి లక్షణాలు చూడొచ్చు అనేది చూస్తే పురుషుల్లో ఉండే లక్షణాలు మహిళల్లో కనపడవు. అయితే మహిళల్లో ఎలాంటి లక్షణాలను మనం గుర్తించవచ్చు అనేది చూస్తే హార్ట్ ఎటాక్ సమస్య ఉంటే గుండె బాగా బరువుగా ఉన్నట్లు పిండేసినట్లు అనిపిస్తుంది. అలానే చాలా అన్ కంఫర్టబుల్‌గా అనిపిస్తుంది. అదే విధంగా కొంచెం నొప్పి కూడా ఉంటుంది. చేతులు, మెడ, నడుము భాగాల్లో నొప్పులు వస్తాయి.

మెడ, చేతులు, నడుము ఇలా కొన్ని శరీర భాగాల్లో నొప్పి కలుగుతుంది. ఇవి హార్ట్ ఎటాక్ లక్షణాలు అవ్వచ్చు. అలానే కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఏదో ఎనుగు మీద కూర్చున్నంత బత్తిడి పడింది అంటే కచ్చితంగా అది హార్ట్ ఎటాక్ లక్షణం అని చెప్పొచ్చు. అలానే గుండెలో మంట, స్టమక్ క్యాన్సర్ లాంటి లక్షణాలు కూడా కనపడే అవకాశం ఉంటుంది.

ఈ మధ్య కాలం లో హృదయ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. కాబట్టి మహిళలు అయినా పురుషులైనా చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు హృదయానికి మేలు చేసే పద్ధతులు పాటించాలి. సరైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, ఒత్తిడి లేకుండా ఉండడం, సమన బరువు ఉండడం, స్మోకింగ్, అల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండటం ఇలా తగినన్ని జాగ్రత్తలు తీసుకుంటే కచ్చితంగా ఆరోగ్యంగా ఉండొచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా హృదయ సంబంధిత సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని మంచిగా జీవన విధానాన్ని పాటించి ఆరోగ్యంగా జీవించండి.

ఏ నూనెలో ఏముంది !

చాలా మందికి జుట్టు ఊడిపోతుంటుంది. పర్యావరణ కాలుష్యం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, చెడు అలవాట్లు, కఠినమైన నీరు జుట్టుపై ఎఫెక్ట్ చూపిస్తాయి. ఇది అనేక కారణాల వల్ల వస్తుంది. మనం ప్రతిరోజు 100 వెంట్రుకలు కోల్పోవడం సాధారణమైనప్పటికీ, మీరు మీ వేళ్ళతో జుట్టుని సరిచేసినప్పుడల్లా మరింత జుట్టు ఊడుతుంది. అటువంటి జుట్టు రాలడం పరిస్థితులను పరిష్కరించేందుకు 5 బెస్ట్ ఆయిల్స్ ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

ఇవి మీ జుట్టు సమస్యల్ని తీర్చి త్వరగా పెరిగేలా చేస్తాయి. మీరు చేయాల్సిందల్లా ఆయిల్ డిస్పెన్సర్ బాటిల్‌లో అన్ని నూనెలను సమానంగా కలిపి వారానికి రెండు సార్లు వాడండి.

కొబ్బరి నూనె: ఇండియాలో ఉత్పత్తి చేసిన కొబ్బరి నూనె ప్రోటీన్ లోపాన్ని సరిచేస్తుంది. కొబ్బరి నూనెతో రెగ్యులర్‌గా మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి, మెత్తగా చక్కగా కనిపిస్తుంది. కొబ్బరి నూనెలో ఉండే ఫ్యాట్ చైన్స్ క్యూటికల్స్‌ని తగ్గిస్తాయి. జుట్టుని లోతుగా హైడ్రేట్ చేస్తాయి.

ఆముదం: ఇతర నూనెల మాదిరిగా కాకుండా, ఆముదంలో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. అందువల్ల తలకి పోషణని అందిస్తుంది. జుట్టు షాఫ్ట్‌గా మారేందుకు అవసరమైన పోషకాలు అందుతాయి. ఇది జుట్టుని బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. దీంతో మీ సమస్య పరిష్కారమవుతుంది.

బాదం నూనె: పొడి జుట్టు చివర్లు చాలా రఫ్‌గా ఉంటాయి. పెళుసుగా మారి ఊడిపోతుంటాయి. ఈ సమస్యను తగ్గించుకోవాలంటే బాదం నూనె రెగ్యులర్‌గా అప్లై చేయండి. తక్కువ డ్యామేజ్ అయిన జుట్టు చివర్లు దీని ద్వారా తగ్గుతాయి. బాదం నూనెలో ఎక్కువగా విటమిన్ ఇ ఉంటుంది. ఇది సహజ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, రిపేర్ చేస్తుంది.

ఆలివ్ ఆయిల్: ఆలివ్ ఆయిల్ జుట్టు రాలడానికి కారణమయ్యే డై హైడ్రోటెస్టోరాన్, డిహెచ్‌టి అనే హార్మోన్‌ని బంధించకుండా నిరోధిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. మీ జుట్టులో చుండ్రు ఉంటే ఆలివ్ ఆయిల్‌లోని యాంటీ ఫంగల్ లక్షణాలు దానిని క్లియర్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ మాయిశ్చరైజింగ్ ప్రభావాలు జుట్టుని పెరిగేలా చేస్తాయి.

రోజ్ మెరీ ఆయిల్: రోజ్ మెరీ ఆయిల్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించేందుకు మినాక్సిడిల్‌లా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఓ అధ్యయనం చెబుతుంది. మగవారి బట్టతల ట్రీట్‌మెంట్‌కి ఇది ఓ ఎంపిక. పొడవైన, మెరుస్తున్న జుట్టుని పొందాలంటే పైన చెప్పిన ఏదో ఒక ఆయిల్ లేదా అన్ని కలిపి దానికి 10 చుక్కల రోజ్‌మెరీ ఎసెన్షియల్ ఆయిల్ రాసి రెగ్యులర్‌గా మసాజ్ చేయండి. సమస్య పరిష్కారమవుతుంది.

చింతపండుతో చెమక్కు మనిపించే అందం

కూరల్లో, పచ్చళ్లో పులుపు రుచి కోసం చింతపండును ఎక్కువగా వాడుతుంటాం. చింతపండు మీ చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచడానికీ సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. చింతపండులో విటమిన్స్, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మొటిమలు, మచ్చలు వంటి చర్మ సమస్యలను తగ్గించడానికి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడానికి సహాయపడుతుంది?

ఫ్రిజ్‌గా: చింతపండు న్యాచురల్ బ్లీచ్‌గా సహాయపడుతుంది. కొద్దిగా చింతపండును తీసుకొని పావుగంట పాటు వేడినీటిలో నానబెట్టాలి. తర్వాత చింతపండును మెత్తగా పిసికి గుజ్జు తీయాలి. ఈ గుజ్జులో అరటిపండు గుజ్జు, శెనగపిండి వేసి పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి, చేతులకు అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అరనిద్రం డి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇది బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేసి, చర్మాన్ని శుభ్రం చేస్తుంది. ఇది చర్మంపై పేరుకున్న వ్యర్థాలను, డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగిస్తుంది. మీ చర్మాన్ని తాజాగా మారుస్తుంది.

టోనర్‌గా: రెండు చెంచాల చింతపండు రసాన్ని తీసుకొని దీనికి రెండు చెంచాల టీ డికాషన్‌ను కలపాలి. ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత, ఈ మిశ్రమాన్ని దూదిలో ముంచి ముఖానికి అప్లై చేసుకోవాలి. పదినిమిషాలపాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇది న్యాచురల్ టోనర్‌లా పనిచేస్తుంది.

స్క్రబ్: చింతపండు గుజ్జును కొద్దిమొత్తంలో తీసుకొని దానికి బేబుల్ స్నూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి. ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదినిమిషాలు తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. మీరు జుట్టు చర్మం, మొటిమలతో బాధపడుతుంటే ఈ స్క్రబ్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.

మొటిమలు తగ్గించండి: బేబుల్ స్నూన్ చింతపండు గుజ్జును తీసుకోవాలి. దీనికి ఒక చెంచా ముల్తానీ మట్టి, కొద్దిగా రోజ్‌వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖానికి, మెడకు మాస్క్‌లా వేసుకోవాలి. పదినిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. మొటిమల సమస్య ఉన్నవారు ఈ ప్యాక్ తరచుగా వేసుకుంటే మొటిమల సమస్యకు చెక్ పెట్టవచ్చు.

చర్మం కాంతివంతంగా మెరవాలంటే : ప్రకాశవంతమైన చర్మం కోసం కొద్దిగా చింతపండును తీసుకొని సరిపడినన్ని నీళ్ల పాపి కాసేపు వేడిచేయాలి. చల్లారిన తర్వాత చింతపండు నుంచి గుజ్జును వేరుచేయాలి. బేబుల్‌స్నూన్ గుజ్జును తీసుకొని దానికి అరచెంచా పసుపు కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి, ఆరిన తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

వంటింటి శుభ్రం కోసం వంటింట్లోనే తయారయ్యే స్ప్రే

చాలా మంది ఇళ్ళల్లో నిమ్మకాయల్ని వాడుతుంటారు. వీటిని వాడాక ఆ తొక్కల్ని పారేస్తుంటారు. కానీ, ఈ తొక్కలతో కిచెన్ సింక్, ఎన్నో వస్తువుల్ని క్లీన్ చేయొచ్చు.

నిమ్మకాయల వల్ల ఎన్నో లాభాలున్నాయి. నిమ్మరసం తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. నిమ్మకాయల్ని ముఖ్యంగా ఆహారంలో తీసుకోవడం వల్ల విటమిన్ సి అందుతుంది. అంతేకాదు, ఈ నీటిని తీసుకుంటే చాలా వరకూ ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుతాయి. అయితే, వీటి తొక్కల్ని అలానే పారేయకుండా కొన్ని పనులకి వాడొచ్చు. అవేంటో తెలుసుకుందాం.

ఫ్రిజ్‌లో వానన : ఫ్రిజ్‌లో అన్ని వస్తువులు పెడుతుంటాం. దాని వల్ల కొన్నిసార్లు ఫ్రిజ్ నుంచి వానన వస్తుంటుంది. అలా కాకుండా ఉండాలంటే నిమ్మతొక్కని పెట్టండి. నిమ్మ తొక్కను ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఫ్రిజ్‌లోని వాసన చాలా వరకూ పోతుంది.

నోటి ఆరోగ్యానికి: నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. విటమిన్ సి నోటి పరిశుభ్రతని, దంత సంరక్షణని కాపాడుతుంది. అదే విధంగా, రక్తపోటుని తగ్గించడంలో కూడా నిమ్మతొక్క బాగా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని వల్ల గుండెకి మంచిది.

క్లీనింగ్ స్ప్రే : వాడిన నిమ్మతొక్కల్ని ఉపయోగించి క్లీనింగ్ స్ప్రే కూడా చేయొచ్చు. దీని వల్ల కిచెన్‌ని క్లీన్ చేయొచ్చు.

ఎలా చేయాలో చూద్దాం:

వాడిన నిమ్మ తొక్కల్ని చిన్నగా కట్ చేయండి. వీటిని స్ప్రే బాటిల్‌లో వేయండి. దానిలో అరకప్పు వైనిగర్ వేయండి. అందులోనే చెంచా ఉప్పు, డిష్ వాష్ లిక్విడ్ వేయండి. కొద్దిగా నీరు వేసి బాగా కలపండి. ఎలాంటి కెమికల్స్ లేని మంచి లెమన్ సెంటెడ్ క్లీనింగ్ స్ప్రే రెడీ అయినట్లే.

ఏమేం క్లీన్ చేయొచ్చుంటే:

ఈ స్ప్రేతో ఫ్రిజ్, గ్యాస్ స్టౌ, మిక్సీ, కిచెన్‌లోని వస్తువులు, కిచెన్‌లోని గ్యాస్ కౌంటర్ టాప్, అన్ని వస్తువులపై శుభ్రంగా క్లీన్ చేయొచ్చు. ఈ స్ప్రేతో క్లీన్ చేయడం వల్ల మురికితో పాటు జిడ్డు కూడా పోతుంది. దీంతో క్లీన్ చేశాక నీటితో కూడా క్లీన్ చేయడం మంచిది.

బెల్లీ ఫ్యాట్‌కు మెంతులతో చెక్

పెరుగుతున్న బరువును తగ్గించుకోవడానికి చాలా మంది చాలా రకాల చర్యలు తీసుకుంటుంటారు. కొంతమంది జిమ్‌లల్లో గంటల తరబడి చెమటలు చిందిస్తుంటే, మరి కొంతమంది తిని ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ డైటింగ్ చేస్తుంటారు. అయినప్పటికీ చాలామందిలో నిరాశ కనిపిస్తుంటుంది.

అయితే బరువు తగ్గేందుకు మన వంట గదిలోనే అనేక ఔషధాలు ఉన్నాయన్న సంగతి చాలా తక్కువ మందికి తెలుసు. అయితే అలాంటి ఔషధాల్లో మెంతులు ఒకటి. మెంతులు తినడం ద్వారా బరువు సులభంగా తగ్గవచ్చు. మెంతి గింజల్లో అనేక పోషక లక్షణాలు ఉన్నాయి. అవి సూపర్ ఫ్యాట్ బర్నర్‌గా పనిచేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు.

మెంతి గింజల్లో చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, ఐరన్, విటమిన్ ఎ, డి పుష్కలంగా ఉన్నాయి. పీరు మెంతి గింజలను క్రమంగా ఉపయోగిస్తే బరువు సులువుగా తగ్గుతుంది. మెంతుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న కొవ్వును కరిగిస్తుంది. మెంతులు తినడం వల్ల డయాబెటిస్ రోగులకు చాలా ఉపయోగం కలుగుతుంది. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతుంది.

మెంతి నీటితో ఎన్నో ఉపయోగాలు: బరువు తగ్గడానికి ఉదయం పరిగడుపున మెంతి నీటిని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి వేళ నిద్రపోయే ముందు ఒక గ్లాసులో కొన్ని మెంతి గింజలు వేసి నాన బెట్టాలి. ఉదయాన్నే ఆ నీటిని తాగితే సరిపోతుంది. లేకపోతే మెంతులను నీటిలో మరిగించి తాగాలి. ఇలా చేస్తే శరీరంలోని కొవ్వు మొత్తం కరుగుతుంది. ఈ పానీయంలో జీరో కేలరీలే ఉంటాయి. దీంతోపాటు మెంతులు తిందే మలబద్ధకం సమస్య కూడా దూరమవుతుంది.

మెంతి టీ: తక్కువ కేలరీల టీ తాగాలనుకుంటే మెంతి టీ ఉత్తమం. ఈ టీ ప్రత్యేకత ఏమిటంటే బెల్లీ ఫ్యాట్ (బొద్దు చుట్టూ కొవ్వు) ను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఒక చెంచా మెంతులు, దాల్చిన చెక్క, కొద్దిగా అల్లం నీటిలో వేసి మరిగించి తాగాలి. ఇలా చేయడం వల్ల ఎక్కువగా ఫ్యాట్ బర్న్ అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా ప్రతిరోజూ తాగితే బరువు కూడా తగ్గవచ్చు.

హెర్బల్ టీ: బరువు తగ్గడానికి మెంతుల్లో తేనె కూడా వాడవచ్చు. తేనె రోగనిరోధక శక్తిని పెంచేది. కావున మెంతులను నీటిలో మరిగించి తేనే కలిపి తాగవచ్చు. వాటికి కొంచెం నిమ్మరసం జోడిస్తే హెర్బల్ టీ లాగా అవుతుంది.

ఉల్లిగడ్డకు.. అల్లుగడ్డకు తేడా తెలియని సీఎం జగనేమో రైతుల కష్టాలేలా తెలుస్తాయి?

అమరావతి: మేమూరు విమెూషకవర్గం అమర్తలూరులో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ఏమర్పులు గుప్పించారు. ఉల్లిగడ్డకు, అల్లు గడ్డకు తేడా తెలియని ముఖ్యమంత్రికి వ్రైతు కష్టాలేలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చే ఉనాదు- ఉటిపి, అంధ్రజ్యోతి- ఏబిఎన్, టీవీ5లను చూశాకైన వెన్నుపు జగనికి కెలియంది చంద్రబాబు మంచివిషాలు. తనకు భజన చేసే వాళ్ళని మాత్రమే ప్రజలకు చూపిస్తూ వాస్తవాలు కప్పిపుచ్చాలని ఆని విద్దేవా చేశారు.

"తప్పుచు పనులు తప్పు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏమీ తెలియదు. ముఖ్యమంత్రి అనే వాడు భూమి మీద తిరుగుతూ లేక ఆకాశంలో తిరుగుతూనా?. జగన్ పాలనలో ముద్దురు మీద అంతా చలాలే! వచ్చే ముద్రికి దాదాపుంది. ప్రభుత్వ మాటలు కోటలు దాటుతుంటే, చేతలు మాత్రం గడప దాటలేదు. తెలాసి - చేతులతల్లి రోడ్డు ఎంత అధ్వానంగా ఉన్నా కనీస మరమ్మతులు చేయలేదు. ప్రళ్ళకి పెరుగుతున్న పన్నుల భారానికి ప్రజలు విసిగిపోతున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన పద్ధతి మార్చుకోవాలి. లేకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు" అని చంద్రబాబు హెచ్చరించారు.

ఓటు విలువ తెలుసుకోండి...!

పొదిలి(ప్రకాశం జిల్లా), (దిశా సమాచారం): ప్రతి ఒక్క పౌర్రుకి ఓటు విలువ తెలుసుకోవాలని జనసేన పార్టీ నాయకులు వంగల దాసిపయ్యడు అన్నారు. ఉత్కవారం రాత్రి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ రిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ఓటు అన్నారు. ఆ ఓటు హక్కు ద్వారా మన పాలకుల్ని మనమే ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. పిల్లి, నిజాయితీ కలిగిన వ్యక్తులను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలన్నారు. అలాగే, ఇంకా ఓటరుగా నమోదు కాని వారిని ఓటర్లుగా చేర్పించాలన్నారు. ఈ నెల తొమ్మిదో తేదీ వరకు ఎన్నికల కమిషన్ ఓటర్లుగా నమోదుచేయించడం అవకాశం ఇచ్చిందన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్ళు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావాలన్నారు. ఓటు నమోదు అన్నది ఇంటి నుంచే మొదలుకావాలని, ఓటు నమోదు అన్నది ఇంటి నుంచే మొదలవ్వాలని అన్నారు. ఓటు విలువ తెలుసుకోండి అని పిలుపునిచ్చారు. ఓటు ఒక్కటి ఉంటే ప్రపంచాన్నే మార్చేయొచ్చు. ఓటు ఒక్కటి ఉంటే ప్రభుత్వాలను మార్చేయొచ్చు. ఓటు ఒక్కటి ఉంటే ఎంతటి వారినైనా ఓడించొచ్చు. ఓటు ఒక్కటి ఉంటే ఎంతటి వారినైనా గెలిపించ

నిర్మల సీతారామన్ కు అభినందనలు తెలిపిన ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళల జాబితా లో (ఫోర్బ్స్) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 32వ స్థానంలో నిలిచిన సందర్భంగా అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి అభినందనలు తెలిపారు .ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణంలో గల ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చాంబర్ లో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఒక మహిళా నేత గా, ఆర్థిక వేత్తగా, సమాజంపై ప్రభావం చూపగల ప్రతిభావంతురాలుగా నిర్మలా సీతారామన్ ఉన్నందుకు తమకు ఎంతో గర్వకారణం అని మహిళా సాధికారతకు ఒక స్ఫూర్తిగా నిలిచారని పార్లమెంటు సభ్యురాలు కొనియాడారు.

అనంతరము తన ఉమ్మడి విశాఖ జిల్లా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్(డిసిసిబి) సంబంధించి ఆడిట్ మరియు ఐటీ రిటర్న్స్ లో 2017-18 సంవత్సరానికి గల కొన్ని సమస్యలను డీసీసీబీ సీఈవో,ఉద్యోగులు మరియు సిబ్బంది తన దృష్టికి తీసుకువచ్చేరని వాటిని పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి లేఖ రూపంలో వివరించారు. దానికి గౌరవ కేంద్ర ఆర్థిక మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారని గౌరవ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ తెలిపారు.

కొత్తవూరు గిరిజనుల సమస్యలు తీరెదెప్పుడు..?

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గిరిజనులు సమస్యలు తీరేదెప్పుడు అని సి పి యం యల్ లైబరేషన్ పార్టీ అధ్యక్షులు పి సంఘం కోరారు.శుక్రవారం గిరిజన పోడు భూములలో ధ్వంసం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదమరికి పంచాయతీ పరిధిలోని కొత్తవూరు గిరిజనుల సమస్యలు ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా గిరిజనుల బ్రతుకులు మారడం లేదన్నారు.గిరిజనుల సమస్యలు తీరడం లేదు.ప్రధానంగా ఈ క్రింది సమస్యలు వేధిస్తున్నాయి.

కొత్తవూరు - శ్మశాన వాటిక కు కనీస రహదారి సౌకర్యం లేదు.కొత్తవూరు - రెబటిగూడకి రహదారి సౌకర్యంలేదన్నారు.పూర్తిగా బురదమయం బి టి .రోడ్డు నడుపాయం కల్పించాలి.పెదమరికి పంచాయతీలో పూర్తిగా (వినమరికి తప్ప)రీ-సర్వే జరగలేదణి..కాబట్టి, అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి పై మూడు అంశాలు పరిగణనలోకి తీసుకుని, చర్యలు చేపట్టాలని స్థానిక కొత్తవూరు గ్రామస్థుల హిమరక లక్ష్మణరావు, సోదారాం,కొండగొర్రి వెంకటి, హిమరక బాస్కరరావు,ఊయక బాల,మండంగి సింగారు,సింగన్న తదితరులతో కలిసి నిరసనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఐ యం యల్ లిబరేషన్ పార్టీ పార్వతీపురం కన్వీనర్ పి.సంగం పై సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.లేనియేడల పెద్దయెత్తున ఆందోళన చేపడతామని తెలిపారు.

ఓటరు జాబితా రికార్డులు నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించాలి

పాడేరు, (విశాఖ సమాచారమ్): పకడ్బందీగా ఓటరు జాబితా రికార్డులు నిర్వహించాలని ఓటరు జాబితా పరిశీలకులు ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామల రావు అన్నారు. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్రికల అధికారులు, సహాయ ఎన్రికల అధికారులు, బూత్ స్థాయి అధికారులతో ఓటరు జాబితా తయారీ, రికార్డులు నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేసారు. బూత్ స్థాయి అధికారులు ఎన్రికల జాబితా రికార్డుల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. ఓటరు నమోదు, తొలగింపు, మార్పు చేర్పులకు దరఖాస్తు చేసిన వ్యక్తులకు తప్పని సరిగా ఎకనాలెడ్జ్మెంట్ ఇవ్వాలని సూచించారు. ఓటర్ల ఫోటోల సక్రమంగా ఉండాలని, స్పాంప్లుజ్ ఫోటోలు పెట్టకూడదన్నారు. నాలుగు శాతం, రెండు శాతం ఓటరు తొలగింపు ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎ ఇ ఆర్ ఓలు పరిశీలించాలని చెప్పారు. జంక్ క్యారెక్టర్స్, ఒకే ఇంటిలో పది ఓటర్లు ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సవరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఓటర్లను జాబితా నుండి తొలగిస్తే ఎందుకు తొలగిస్తున్నామనేది వివరంగా నమోదు చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అక్టోబరు 27 వ తేదీ నాటికి జిల్లాలో మొత్తం 740573 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అరకు వ్యాలీ నియోజ వర్గం, పాడేరు నియోజక వర్గం, రంపచోడవరం నియోజక వర్గాల్లో 3,56,969 మంది పురుష ఓటర్లు, 3,83,611 మహిళా ఓటర్లు, ఇతరులు 33 మంది ఉన్నారని వివరించారు. ఈనెల 7 వ తేదీ నాటికి 22,632 మంది కొత్త ఓటర్లను నమోదు చేయడం జరగిందన్నారు. అదే విధంగా నిబంధనల మేరకు మృతి చెందిన, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు 10,459 మందిని ఓటరు జాబితా నుండి తొలగించడం జరిగిందని చెప్పారు. డిసెంబరు 7 వ తేదీ నాటికి మొత్తం 7,52,746 ఓటర్లు ఉన్నారన్నారు.

రికార్డులు పరిశీలించిన పరిశీలకులు

అంతకు ముందు బూత్ స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. జి.కె. వీధి మండలం జి.కె. వీధి, ధారకొండ, అరకు వ్యాలీ మండలం అరకు వ్యాలీ, చొంపి, పద్మాపురం బూత్ రికార్డులను పరిశీలించారు. ఫారం 6, 7,8లను తనిఖీ చేసారు. ఓటరు జాబితాపై ఓటరు ఫోటో సక్రమంగా ఉండాలని ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె. శివ ప్రసాద్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లాలోని 22 మండలాల తాహశీల్దారులు, బూత్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో గౌరమ్మ సారె ఊరేగింపు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో శుక్రవారం గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ ఎఫ్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మాట్లాడుతూ సందర్భంగా దేవాలయాలలో వారం వారం భజన, ప్రతినెల పౌర్ణమికి సామూహిక హారతి ,ఏకాదశికి నగర సంకీర్తన, రెండవ శనివారం సత్సంగం నిర్వహించుకోవాలన్నారు. సాయంకాలం దీపారాధన చేశారు. అలాగే 11వ తేదీ సోమవారం గౌరీ పరమేశ్వరుల అనుపు కార్యక్రమం ఉంటుందని అదే రోజున భారీ అన్న సమారాధన జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏసు పూరి నాని, ద్వారపురెడ్డి సత్యనారాయణ, సుందరపు నాగేశ్వరరావు, మంగపతి రాజు, మడగల శ్రీను, కొల్లి అప్పారావు ,అన్నవరం మరియు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

భక్తులను ఆకట్టుకున్న కోలాటాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఏకాదశి వర్ధదినం సందర్భంగా శుక్రవారం స్థానిక కోట వీధి లో వేంచేసి ఉన్న శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానములో చైర్మన్ అళ్ల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో పెంటకోట ధనలక్ష్మి నేతృత్వంలో కోలాట కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీ పెద రామ కళా తరంగిణి గవరపాలెం, పేదరామ స్వామి దేవాలయం వారు, శ్రీ సంపత్ వినాయక కోలాట టీమ్, చిన సంపత పురుషులు, శ్రీ రామ సత్యదేవ కోలాటం టీమ్, ఎస్సిజి కాలేజ్ జంక్షన్ వారు పాల్గొని వారి కోలాటములో భక్తులను ఆకట్టుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అళ్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఈ మూడు టీములు కలిసి కోలాటం చేస్తుంటే దేవాలయ ప్రాంగణం పూర్తిగా శివ నామ స్మరణతో మారు మ్రోగింది అన్నారు, పూర్తి స్థాయిలో శివ భక్తి గీతాలతో కోలాటం నిర్వహించటం అనందాన్ని కలిగించిందన్నారు. అతి చిన్న వయసులోనే 176 గ్రామాలలో కోలాటం నేర్పించి టీములు గా తయారు చేసిన పెంటకోట ధనలక్ష్మి ని చైర్మన్ అళ్ల నాగేశ్వర రావు శాలువాతో సత్కరించి మరింత అభివృద్ధి చెందాలని అభినందించారు. అలాగే కార్తీక మాసములో ఏకాదశి అయినందున అర్చకులు పేరూరి చిన్ని స్వామి , పేరూరి సాత్విక శర్మల ఆధ్వర్యములో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి రాత్రి 8 గంటలకు ప్రత్యేక అలంకరణలో స్వామి వారి దర్శనం ఫుంటుందన్నారు.ఈ కార్యక్రమము లో ధర్మకర్త లు కొణతాల కృష్ణం రాజు, వాసుపల్లి తాతయ్యలు, కాంద్రేగుల రాము, కొణతాల త్రినాథ్ రావు, మెలిపాక ఈశ్వర రావు, సింగంపల్లి నాగరాజు లు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల కోటి కుంకుమార్చన ముగింపు కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని అగ్రిచెట్టు వద్ద నిలిపిన శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి మహోత్సవంలో భాగంగా గత పది రోజులుగానిర్వహిస్తున్న కోటి కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా శుక్రవారం ముగిసింది. శుక్రవారం ఏకాదశి కావడంతో కోటికుంకుమార్చనలో నిర్వాహకులు నిర్ణయించిన భక్తుల కంటే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం విశేషం. కార్యక్రమం చైర్మన్ కొణతాల కాసు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక జగన్నాథ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్ఛారణలతో అత్యంత ఘనంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్థానిక జగన్నాథ స్వామి కళ్యాణ మండపంలో జరుగుతున్న ఈ అర్చన కార్యక్రమానికి ఉత్సవమూర్తులను జరులిస్తు మద్దాల కృష్ణారావు దంపతులు, కాసు బాబు దంపతులు మంగళ వాయిద్యాలు మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చారు. ముగింపు సందర్భంగా కార్యక్రమానికి శివ స్వామి భక్తులకు మంగళ శాసనాలు చేశారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల విశిష్టతను భక్తులకు ఆయన వివరించారు. కోటి కుంకుమార్చన లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు శివ స్వామిని సత్కరించారు.

అలాగే కుంకుమార్చన నిర్వాహకులు కాసు బాబు దంపతులను శాలువా లుతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కోటి కుంకుమ అర్చన సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాపేటి శ్రీనివాసరావు దంపతులు, ఆదినారాయణ దంపతులు అన్నప్రసాద కార్యక్రమం భక్తులకు నిర్వహించారు. శనివారం ముత్తైదువులకు, గౌరీ పరమేశ్వరుల కళ్యాణం తలంబ్రాల వియ్యం, పసుపు కుంకుమలు పంపిణీ చేయిస్తామని చైర్మన్ కాసుబాబు తెలిపారు. కార్యక్రమం కమిటీ కార్యదర్శి బుద్ధ వీరు నాయుడు, కాంద్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత ! మానవత !! సమానత !!!

Human Rights are nothing but moral principles

NATIONAL HUMAN RIGHTS COMMITTEE

జాతీయ మానవ హక్కుల కమిటీ (NHRC - Regd.)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సెమినార్ కు

ఇదియే మా ఆహ్వానం...

అంశం :

మానవ హక్కుల సంస్కృతి - ఏకీకృతం, ముందు తరాలకు సంక్రమణ

తేదీ : 10-12-2023 (ఆదివారం)

సమయం : 10-00 గం॥ నుండి మధ్యాహ్నం 2-00 గం॥ వరకు

వేదిక : ప్రేమ సమాజం - కంచర్ల అన్నపూర్ణాదేవి ఆడిటోరియం,
2 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, బి.యస్.యన్.యల్. ఆఫీసు దగ్గర,
దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020

అందరూ ఆహ్వానితులే...

కదిరి రామ్, న్యాయవాది, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు & జాతీయ ఉపాధ్యక్షులు జాతీయ మానవ హక్కుల కమిటీ, భారత్. సెల్ : 98485 35887

- ఆహ్వాన కమిటీ విశాఖపట్నం & ఆంధ్రప్రదేశ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ

Lunch Follows....

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676